


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

శనివారం | 10 ఫిబ్రవరి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 107

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్య మాసం బహళ చతుర్దశి ఉ.7.48, మరియు అమావాస్య తె.5.46 వరకు శ్రవణం మ.12.34 వ్యర్థం ఉ.7.42 నుంచి తిరిగి తె.4.19 నుంచి 5.49 వరకు రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.49 నుంచి 9.35 వరకు తిరిగి మ.12.38 నుంచి 1.24 వరకు


# మరో ముగ్గురికి భారతరత్న




- ఆర్థిక సంస్కరణల ఆద్యుడు తెలుగు బిడ్డ పివికి అపూర్వ సత్కారం
- వ్యవసాయ సంస్కరణల పితామహుడు స్వామినాథన్‌కీ పురస్కారం
- మాజీ ప్రధాని చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రకటన
- ముగ్గురూ భారత రత్నాలే నంటూ దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు


ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లను తెచ్చుకుంటానని ప్రకటించిన దరిమిలా.. వేస్తున్న అడుగులు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి మరింత ఇబ్బంది పెట్టేలా ఉన్నాయి. ఇటీవలే.. బీజేపీ కురువృద్ధుడు అద్వానీకి భారతరత్న ప్రకటించిన ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం.. తాజాగా మరో ముగ్గురికి కూడా రత్నాలు ప్రకటించింది. అయితే.. దీనివెనుక పూర్తిగా రాజకీయ వ్యూహం ఉండడం గమనార్హం. మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు భారత రత్నను కేంద్రప్రభుత్వం ప్రకటించింది. మాజీ ప్రధాన మంత్రి పీ.వీ. నరసింహారావును భారత రత్నతో సత్కరిస్తున్నందుకు సంతోషిస్తున్నామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పారు.మాజీ ప్రధాన మంత్రి పీ.వీ. నరసింహారావును భారత రత్నతో సత్కరిస్తున్నందుకు సంతోషిస్తున్నామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. విశిష్ట పండితుడు, రాజనీతిజ్ఞుడిగా నరసింహారావు భారత దేశానికి వివిధ హోదాల్లోసేవలందించిన విషయాన్ని మోడీ సోషల్ మీడియా వేదికగా గుర్తు చేసుకున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లోనూ ప్రచార అస్త్రమే


3 లో

- అసెంబ్లీ సమరంలో దుమ్మురేపిన కాళేశ్వరం
- సిబిఐ విచారణతో పాటు ప్రధాని నరేంద్ర మోడీని స్వయంగా సందర్శించాలని అప్పట్లో టిపిసిసి అధ్యక్షుడి హెూదాలో కోరిన రేవంత్ రెడ్డి
- రాజకీయ సుడిగుండంలో కాళేశ్వరం ప్రాజెక్టు విలవిల
- విచారణల పేరుతో సాగతీత తప్పదా!
- కాళేశ్వరం అవినీతిపై స్పష్టత వచ్చేనా

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు


5 లో

- ఆద్యంతం తీవ్ర ఒడిదుడుకుల్లో కొనసాగిన మార్కెట్లు
- 167 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 64 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## ఉత్తరాఖండ్‌లో పేట్రేగిన హింస

- మదర్సా కూల్చివేతతో ఉద్రిక్త వాతావరణం
- 5 గురు మృతి, 250 మందికిపైగా గాయాలు


6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## హోదా ఇవ్వండి

- ప్రత్యేక హోదా సహా ఇతర హామీలు అమలు చేయాలి
- విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలి
- ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో ఏపీ సీఎం జగన్ భేటీ
- దాదాపు గంటన్నర పాటు సాగిన సమావేశం
- అనంతరం నిర్మలా సీతారామన్‌ను కలిసిన సీఎం జగన్


2 లో

ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం ప్రధాని నరేంద్ర మోడీ తో భేటీ అయ్యారు. ప్రధానికి శాలువా కప్పి సత్కరించారు. ఆయనకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు.

## అంతా ఇంతే!




తెలుగు ప్రజలంతా మనవైపే సార్

## నవ శకానికి నాంది పలుకుదాం

- పార్టీలకతీతంగా ప్రగతి పథం
- ఏపీకి నీళ్లు పోతుంటే ఆపని సన్నాసులు వాళ్లు
- రైతు బిడ్డను సీఎంగా ఉంటే జీర్ణించుకోలేక పోతున్నారు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని, సమగ్ర తెలంగాణ అభివృద్ధికి పునరంకితం అవుదామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

కృష్ణా జలాలు తెలంగాణకు దక్కకుండా ఆంధ్రప్రదేశ్ తరలించేందుకు గత ప్రభుత్వమే సహకరించిందని బీఆర్ఎస్ పాలకులపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

వివరాలు-3లో






# ఇటీవల కాలంలో అత్యుత్తమ వార్త ఇదే : నారా లోకేష్

**● పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించిన ఎన్డీయే ప్రభుత్వం ● తెలుగు ప్రజలకు నిజమైన గౌరవం దక్కిందన్న నారా లోకేశ్ ● పీవీ దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చివేశారని కితాబు**

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించడంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. ఇటీవల కాలంలో అత్యుత్తమ వార్త ఏదైనా ఉందంటే అది పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడమేనని పేర్కొన్నారు. పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడంతో తెలుగు ప్రజలకు నిజమైన గౌరవం దక్కినట్టయిందని తెలిపారు.
తన సంస్కరణలతో దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చివేసిన ఘనత పీవీకే దక్కుతుందని లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ ప్రపంచవేదికపై భారత్ ఓ ఆర్థిక పవర్ హౌస్ లాగా నిలబడడానికి నాడు పీవీ రెట్టింపు కృషి చేశారని కొనియాడారు.
కోట్లాది ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకువచ్చిన మహోన్నత నేతకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను అంటూ లోకేశ్ ట్వీట్ చేశారు.



# ప్రత్యేక హోదా ఇవ్వండి

**● ప్రత్యేక హోదా సహా ఇతర హామీలు అమలు చేయాలి ● విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలి ● ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి భేటీ ● ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం జగన్ ● పార్లమెంటులోని ప్రధాని కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ ● దాదాపు గంటన్నర పాటు సాగిన సమావేశం ● అనంతరం నిర్మలా సీతారామన్‌ను కలిసిన సీఎం జగన్**



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం



మధ్యాహ్నం ప్రధాని నరేంద్ర మోడీ తో భేటీ అయ్యారు. ప్రధానికి శాలువా కప్పి సత్కరించారు. ఆయనకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. ప్రధానితో సీఎం జగన్ సమావేశం దాదాపు గంటన్నర పాటు సాగింది. విభజన హామీలు, ఏపీకి రావాల్సిన పెండింగ్ నిధులు, తాజా రాజకీయ పరిణామాల గురించి సీఎం జగన్ ప్రధాని నరేంద్ర మోడీ తో చర్చించినట్టు తెలుస్తోంది. ఈ సమావేశానికి పార్లమెంటులోని ప్రధాని కార్యాలయం వేదికగా నిలిచింది. ప్రధానితో సమావేశం అనంతరం సీఎం జగన్ పార్లమెంటులోని ఆర్థిక శాఖ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ బకాయిల గురించి చర్చించారు.
పార్లమెంటులోని ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సీఎం చర్చించారు. పోలవరం ప్రాజెక్టులో కాంపొనెంట్ వారీగా సీలింగ్ ఎత్తివేయడానికి కేంద్ర ఆర్థికశాఖ అంగీకరించిందని, దీంతోపాటు ప్రాజెక్టు తొలి విడతను సత్వరమే పూర్తిచేయడానికి రూ.12,911కోట్ల నిధుల విడుదలకూ అంగీకరించిందని, ఈ రెండు అంశాలు కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం ఎదరుచూస్తున్నాయని, దీనిపై తక్షణమే దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి కోరారు. అయితే పోలవరం మొదటి విడత పూర్తిచేయడానికి దాదాపు రూ.17,144 కోట్లు ఖర్చు అవుతాయని, ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదన కూడా జలశక్తిశాఖ పెండింగ్‌లో ఉందని వెంటనే పరిశీలించి ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. 2014 జూన్ నుంచి మూడేళ్లపాటు తెలంగాణ రాష్ట్రానికి ఏపీ జెన్‌కో విద్యుత్ సరఫరా చేసిందని, దీనికి సంబంధించిన రూ.7,230 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వీటిని చెల్లించేలా చూడాలని సీఎం కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ప్రత్యేక హోదా సహా ఇతర హామీలను కూడా అమలు చేయాలని సీఎం కోరారు. రాష్ట్ర ఆర్థిక పురోగతికి ప్రత్యేక హోదా అవసరమని, పెట్టుబడులు రావడమే కాకుండా తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఏర్పాడతాయన్న సీఎం రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించామని, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేలా రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే కొన్ని కాలేజీల్లో తరగతులు కూడా ప్రారంభం అయ్యాయని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. కాలేజీల ఏర్పాటుకు సంబంధించి తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరాన్ని భోగావురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదించిన భోగావురం, భీమిలి, రుషికొండ, విశాఖపట్నం పోర్టులను కలిపే 55 కిలోమీటర్ల 6 లేన్ల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలని, విభజన చట్టంలో పేర్కొన్న విశాఖపట్నం కర్నూలు హైస్పీడ్ కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకూ పొడిగించాలని, దీనిపై తగిన పరిశీలనలు పూర్తిచేసిన ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలని సీఎం కోరారు.
కడప పులివెందుల ముదిగుబ్బ సత్యసాయి ప్రశాంతి నిలయం హిందూపూర్ కొత్త రైల్వేలైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలని కోరిన సీఎం. ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి కనెక్టివిటీ ఏర్పడుతుందని సీఎం చెప్పారు. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలని ప్రధానిని ముఖ్యమంత్రి కోరారు.

## వచ్చే ఎన్నికల్లో మనమే గెలుస్తాం



ఎన్టీఆర్ జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో శుక్ర వారం నారా భువనేశ్వరి పర్యటించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) , ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, నియోజకవర్గ ఇన్చార్జ్ తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తదితరులు పాల్గొన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాకి విచ్చేసిన నారా భువనేశ్వరికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు వార్త విని తట్టుకోలేక మరణించిన నందిగామ నియోజకవర్గం కోనాయపాలెం గ్రామానికి చెందిన వనపర్తి మల్లికార్జునరావు, జగ్గయ్యపేట నియోజకవర్గం, పెను గంచిప్రోలు గ్రామానికి చెందిన అలవాల గోపయ్య, జగ్గయ్యపేట నియోజకవర్గం జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామానికి చెందిన కుక్కల ప్రకాశ రావు, జగ్గయ్యపేట నియోజకవర్గం జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామానికి చెందిన గండమాల వెంకటేశ్వరరావు కుటుంబాలని పరామర్శించి కుటుంబానికి 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు వార్త విని రాష్ట్రంలో పలువురు మరణించారని, ఆ కుటుంబానికి అండగా ఉండాలని చంద్రబాబు ఆదేశించడంతో ప్రతి గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడమే కాక ఎల్లప్పుడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అక్కా చెల్లెళ్ళు నాకోసం ఎదురు చూస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు పెట్టి జైలు పంపించారని, చంద్రబాబు జైల్లో ఉన్నా రాష్ట్రంలో ప్రజల గురించి ఆలోచించారని, మృాతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టడం జరిగిందని నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు జైలుకి వెళ్ళిన బాధతో చాలామంది మృాతి చెందారని, చంద్రబాబుకి ఊపిరి, ప్రాణం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలని భువనేశ్వరి అన్నారు. ఇంకా 160 కుటుంబాల్ని పరామర్శించాలని, 70 రోజుల్లో కురుక్షేత్రాన్ని ఎదుర్కొంటున్నాం. మనమే గెలుస్తాం అన్నారు.

## జైలు నుంచి విడుదలైన కోడికత్తి శ్రీను



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : కోడికత్తి కేసులో ఐదేళ్ల పాటు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న జనుపల్లి శ్రీను ఎట్టకేలకు విడుదలయ్యాడు. కోడికత్తి కేసు నిందితుడిగా ఉన్న శ్రీనుకు నిన్న ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. షరతులతో కూడిన బెయిల్ తో పాటు, రూ.25 వేల చొప్పున రెండు ష్యూరిటీలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అంతేకాదు, ప్రతి ఆదివారం ముమ్మిడివరం పీఎస్ లో హాజరవ్వాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో, ఏపీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వుల కాపీ విశాఖ జైలు అధికారులకు నేడు అందింది. అన్ని లాంఛనాలు పూర్తి చేసిన విశాఖ జైలు అధికారులు కోడికత్తి శ్రీనును విడుదల చేశారు. అప్పటికే జైలు వద్దకు చేరుకున్న శ్రీను కుటుంబ సభ్యులు, దళిత నేతలు స్వాగతం పలికారు. జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు.

# నేడే తెలంగాణ బడ్జెట్

**● ఓటాన్ అకౌంట్ కే సర్కార్ మొగ్గు ● మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ● కొత్త ప్రాజెక్టులు, భారీ కేటాయింపులు లేని బడ్జెట్ ఇది ● 12, 13వ తేదీల్లో ద్రవ్య వినుమయ బిల్లుపై చర్చ ● కాంగ్రెస్ ప్రభుత్వ తొలి బడ్జెట్ కావడంతో సర్వత్రా ఆసక్తి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ శాసనసభలో ఈనెల 10వ తేదీన ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ఓటాన్ అకౌంట్ (ఓట్ ఆన్ అకౌంట్) బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెడతారు. మరోవైపు శాసన మండలిలో పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రవేశపెడతారు. అంతకు ముందు శనివారం ఉదయం 9గం. ప్రాంతంలో తెలంగాణ మంత్రి మండలి సమావేశం అవుతుంది. బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం తెలపనుంది.
ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ఎలాంటి ప్రతిపాదనలు ఉండవు. కేవలం ఖర్చులు మాత్రమే ఉంటాయి. అందుకే ఇందులో కొత్త ప్రాజెక్టులు, భారీ కేటాయింపులు ఉండవు. ప్రభుత్వ కార్యకలాపాలు, శాఖల నిర్వహణ, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్ పంపిణీ సాఫీగా సాగేందుకు ఓటాన్ అకౌంట్ ప్రవేశపెడతారు. రెండు నెలల నుంచి ఆరు నెలల వరకు ఖర్చుల కోసం తీసుకునే మొత్తం ఇది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దీనికి సంబంధించి సుదీర్ఘమైన కసరత్తు చేశారు. ఈ నెల 13 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ఇప్పటికే బీఏసీ భేటీలో నిర్ణయించారు.తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబంధించి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో సైతం కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరవున సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు అనేక అంశాలపై చర్చించి బడ్జెట్లో పొందుపరిచారు. అయితే శుక్రవారం 9న గవర్నర్ ప్రసంగంపై చర్చ జరిగింది. 10న బడ్జెట్‌ను పెట్టాలని తొలత నిర్ణయించారు. 12, 13 తేదీల్లో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరగనుంది.

## షర్మిలకు ఒక సలహా ఇస్తున్నా



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై మంత్రి రోజా మరోసారి విమర్శలు గుప్పించారు. జగన్ ను జైలుకు పంపిన కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపి రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో పోరాటం చేస్తానని చెప్పుకున్న షర్మిల... ఇప్పుడు కాంగ్రెస్ లో చేరి ఏపీలోకి ఎందుకొచ్చారని ప్రశ్నించారు. ఏపీలో ఏ లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ లో చేరారో చెప్పాలని అన్నారు. వైఎస్సార్ బతికుంటే కాంగ్రెస్ పై ఉమ్మేసేవారని షర్మిల అన్నారని.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఆ పార్టీలో చేరానని ప్రశ్నించారు. షర్మిలకు ఒక సలహా ఇస్తున్నానని... తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని... తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సి రూ. 6 వేల కోట్లను తీసుకురావాలని రోజా చెప్పారు. ఏపీకి రావాల్సిన రూ. లక్ష 80 వేల కోట్ల ఆస్తులను రాబట్టాలని అన్నారు.

# వైసీపీని గద్దె దించకపోతే భవిష్యత్తు అంధకారం



చోడవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎంతమంది కలిసి వచ్చినా జగన్ సింగిల్ గానే వస్తాడని వైసీపీ వాళ్లు గొప్పగా చెప్పుకొంటున్నారు. మహిషాసురుడు అనే రాక్షసుడిని చంపడానికి అనేక మంది దేవతలు ఏకం కావాల్సి వచ్చింది. ఇప్పుడు ప్రజలను పట్టిపీడిస్తున్న జగన్ అనే మహిషాసురుడుని గద్దె దించడానికి ఎన్ని పార్టీలు కలిసినా తప్పు లేదని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు అన్నారు. వైసీపీలో ఉన్న క్రూరమైన, స్వార్థపరులైన నాయకులను నా జీవితంలో చూడలేదని చెప్పారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మా నియోజకవర్గంలో రోడ్లు లేవు. ఉన్నవన్ని గుంతలే అని మాట్లాడాడు అంటే పాలన ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. శుక్రవారం చోడవరం నియోజక వర్గ నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటుతనానికి కారణం ఈ ప్రాంత నాయకులే. ఈ ప్రాంతంలో రెండు రకాల మనుషులు ఉంటారు. 99.99 శాతం మంచితనం కలిగిన అమాయకులు. 0.01 శాతం మహాముదుర్లు. ఈ రెండో రకం వాళ్లు నాయకులుగా చెలమణి అవుతూ 99.99 శాతం ప్రజలను దోచుకుంటున్నారు. వీళ్లకు కుటుంబ ఆస్తులను పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ... ఉత్తరాంధ్ర అభివృాఎద్ధిపై లేదు.

**ప్రాణాలు పోతున్నా పట్టదా?**

చోడవరం నియోౖజ్కవర్గాన్ని అనేక సమస్యలు వేధిస్తున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో రెండు రిజ్వాయర్లు ఉన్నాయి. కోనాం, కళ్యాణ లోవ రిజ్వాయర్లు ఉన్న రైతుల సాగునీటికి ఎప్పుడు క్షాలే. కాలువలు అధ్వానంగా వుండడంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఆధునికీకరణ, మరమ్మతు పనుల కోసం ఏటా అధికారులు ప్రతిపాదనలు పంపించడం, ప్రభుత్వం మొండి చేయి చూపడం ఆనవాయితీగా మారింది. అలాగే పెద్దేరు వాగు మీద వంతెన కట్టకపోవడంతో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వరుసగా ప్రాణాలు పోతున్నా వైసీపీ నాయకుల్లో చలనం లేకపోవడం బాధాకరం. కోడి, మేక వంటి వాటి ప్రాణాలకు ఎలాంటి విలువ ఇస్తారో మనుషుల ప్రాణాలకు అలాంటి విలువే ఇస్తున్నారు వైసీపీ నాయకులు. చోడవరం సుగర్ ఫ్యాక్టరీపై 24వేల మంది రైతులు, 4 వేల మంది కార్మికులు ఆధారపడి బతుకుతున్నారు. చెరకు పంటకు మద్దతు ధర పెంచాలని రైతులు ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నారు. చోడవరం బస్టాండ్ అభివృాఎద్ధి చేయాలని అడుగుతున్నారు. ఇవన్ని కూడా కొద్దిపాటి మనసు పెడితే పూర్తయ్యే పనులే. కానీ వైసీపీ నాయకులు పట్టించుకోలేదు. కనీసం ఈ ప్రాంతాల్లో మంచి ఆస్పత్రి కూడా లేకపోవడం దారుణం.

**వైసీపీ పాలనలో అభివృాఎద్ధి పాతికేళ్లు వెనక్కి వెళ్లింది**

రాష్ట్రంలో 900 కిలోమీటర్లకు పైగా తీర ప్రాంతం ఉంది. పదేళ్లలో యూరోపియన్ దేశాల్లా మన రాష్ట్రం అభివృాఎద్ధి చెందుతుందని మేధావులు చెబితే చాలా సంతోషించాను. కానీ వైసీపీ పాలన చూశాకా రాష్ట్ర అభివృాఎద్ధి 25 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. పారిశ్రామికవేత్తలను కమీషన్ల కోసం బెదిరించడంతో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి. పరిశ్రమలు రాకపోవడంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కరువైయ్యాయి. వైసీపీ అధికారంలోకి వస్తే కొండలు, గుట్టలు మింగేస్తారని పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలను నిజం చేస్తూ వైసీపీ పాలన సాగుతోంది. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ఏ నియోజకవర్గం తీసుకున్నా అభివృాఎద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. కనీస మౌలిక వసతులు లేవు. తాగు, సారునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. వైసీపీ నాయకులకు కోట్లు సంపాదించడంలో ఉన్న శ్రద్ధ అభివృాఎద్ధిపై లేదు.

***పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు శతాబ్దానికి ఒకరు వుడతారు***

రాష్ట్రాన్ని ఎంతో మంది నాయకులు పాలించారు. కొంతమంది మాత్రమే ప్రజల గుండెల్లో మిగిలిపోతారు. పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు శతాబ్దానికి ఒకరు వుడతారు. సమకాలిక నాయకులు ప్రజలను ఎలా దోచుకోవాలని ఆలోచిస్తుంటే పవన్ కళ్యాణ్ ఒక్కరే ప్రజలకు తన కష్టార్జితాన్ని పంచుతున్నారు. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారు. రెండు రోజుల క్రితం కార్యకర్తల కోసం ఇన్సురెన్స్ కోసం రూ. 3.5 కోట్లు ఇచ్చారు. ఇలా చెప్పుకుంటూపోతే తన కష్టార్జితాన్ని ప్రజల కోసం ఖర్చు చేస్తున్నారు. ఇలాంటి నాయకులు ప్రపంచంలో ఎక్కడ ఉండరు. ఇలాంటి నాయకుడి నాయకత్వాన్ని కాపాడుకోవడం మన బాధ్యత. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన- టీడీపీ అలయన్స్ కు ఒక్క ఛాన్స్ ఇస్తే ప్రజా పాలన ఎలా ఉంటుందో చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ ఇంఛార్జి పీవీఎస్ఎన్ రాజు, ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు వెంకట సతీష్, విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, పార్టీ అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్, పార్టీ నేత వి.గంగులయ్యతో పాటు నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ మీడియాలో వచ్చిన సర్వే దెబ్బకు
# వైసీపీ దుకాణం బంద్



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇండియాటుడే-సీ ఓటర్ 'మూడ్ ఆఫ్ ద నేషన్' సర్వేలో టీడీపీకి 17 లోక్ సభ స్థానాలు, వైసీపీకి 8 లోక్ సభ స్థానాలు వస్తాయని పేర్కొనడం తెలిసిందే. దీనిపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమ స్పందించారు. చంద్రబాబు, అమిత్ షా భేటీతో వైసీపీ వర్గాల్లో వణుకు వుడుతోందని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో 60 శాతం ఓటు బ్యాంకుతో టీడీపీ-జనసేన కూటమి క్లీన్ స్వీప్ చేయబోతోందని బొండా ఉమ స్పష్టం చేశారు. జగన్ దెబ్బకు అసెంబ్లీ నుంచి మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు పారిపోతున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. జాతీయ సర్వే దెబ్బకు తాడేపల్లిలో వునాదులు కదులుతున్నాయని అన్నారు. అసెంబ్లీలో చివరి సమావేశాలు అని పెడితే కనీసం 20 మంది ఎమ్మెల్యేలు కూడా లేరని, 26 మంది మంత్రుల్లో ముగ్గురో, నలుగురో కనిపించారని బొండా ఉమ వెల్లడించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన పిట్టకథల మంత్రి, మరో ఇద్దరు... వీళ్లు తప్పితే ఇతర మంత్రులెవరూ అసెంబ్లీ దారిదావుల్లో కనిపించలేదని తెలిపారు. దీన్ని బట్టి... జగన్ మోహన్ రెడ్డి ముఖం చూడడం ఇష్టంలేకనే వైసీపీ ఎమ్మెల్యేలు కానీ, మంత్రులు కానీ రాలేదని అర్థమవుతోంది. ఇక నీ పని అయిపోయింది జగన్ మోహన్ రెడ్డీ అని సొంత పార్టీ వాళ్లే చెబుతున్నారు. మేం కాదు... జాతీయ స్థాయిలో సర్వేలు చెబుతున్నాయి, ప్రజలు చెబుతున్నారు. నిన్న 'మూడ్ ఆఫ్ ద నేషన్' సర్వే వివరాలు వెల్లడించిన ఇండియా టుడే-సీ ఓటర్ వాళ్లు, 2019లోనూ సర్వే చేపట్టి ఏపీలో వైసీపీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. కానీ ఇవాళ సాక్షి పత్రికలో ఏమని వేసుకున్నారో చూడండి... సీ ఓటర్ సర్వే నేతి బీర సర్వే అని రాశారు. వైసీపీ గెలుస్తుందని చెబితేనేమో వాళ్లు సూపర్... లేకపోతేనేమో పాపర్...! రూ.140 కోట్లు మేసిన సజ్జల వంటి సలహాదారులందరూ వైసీపీ అధికారం కోల్పోతుందంటే నమ్మలేకపోతున్నారు.

# 20న సీపీఐ, సీపీఎం రాష్ట్ర స్థాయి సదస్సు

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల్లో కేంద్రంలోని బీజేపీని ఓడిరచాలనే లక్ష్యంతో ఈ నెల 20న సీపీఐ, సీపీఎం సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృాఎష్ణ తెలిపారు. బాలోత్సవ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు బీజేపీకి వ్యతిరేకంగా పోరాడే రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్ర లౌకిక శక్తులు, వ్యక్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు వామపక్ష పార్టీలు ఎండగడుతూనే ఉన్నాయని చెప్పారు. 2014లో మోదీ చేసిన ఒక వాగ్దానాన్ని అమలు చేయలేకపోయారని విమర్శించారు. ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పటం జరిగిందని ఇప్పటికి 20 కోట్లు ఉద్యోగాలు వచ్చేవని, నిరుద్యోగులు రోడ్డెకాల్సిన పరిస్థితి వచ్చేది కాదన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన మోదీ వ్యవసాయరంగాన్ని గాలికొదిలేశారని దుయ్యబట్టారు. ప్రజలకు ఫలానా పని చేశామని చెప్పుకోవటానికి ఏమీ లేక మత అజెండాను ముందుకు తీసుకువస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఢిల్లీకి వెళుతున్నాయన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పగలు ఒకరితో, రాత్రి మరొకరితో చర్చలు జరువుతున్నారని పేర్కొన్నారు. ఎన్‌డీఏలో చేరాలని మోదీ, షాలు బెదిరిస్తున్నారని కొంత మంది నాయకులు చెప్పటం ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న నాయకులు ధైర్యంగా ఎదుర్కొలేకపోతున్నారని ఆరోపించారు. గతంలో ఎన్టీఆర్ కేంద్రంలో ఢీ అంటే ఢీ అని అధికారాన్ని తెచ్చుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని, విభజన హామీలను అమలు చేయలేదని, ప్రైవేటీకరిస్తున్నారని తెలిపారు. అయినా టీడీపీ, వైసీపీ నాయకులు బీజేపీకి వత్తాసు పలుకుతుం డటం దుర్మార్గం అన్నారు. దేశ వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితులు నెలకొన్న కారణంగా ఈ సదస్సును నిర్వహిం చటం జరుగుతుందని వివరించారు. అలాగే ఈ నెల 16వ తేదిన రైతు సంఘాలు, ప్రకటిస్తున్నామని స్పష్టం చేశారు.

కాళేశ్వరం వ్యవహారం రోజు రోజుకుమలుపులు తిరుగుతోంది. కాళేశ్వరం పై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా దృష్టి సారించింది. ఇప్పటికే ప్రధానమంత్రి కార్యాలయానికి కేంద్ర జలశక్తి కార్యాలయానికి ఫిర్యాదులు అందాయి చివరికి ఈ వివాదం హైకోర్టు కూడా చేరడం విశేషం దీనిపై దాఖలైన పిటిషన్ల విషయంలో తెలంగాణ హైకోర్టులో కేసు నడుస్తుంది అధికారంలోకి వచ్చి రెండు నెలలు అయినప్పటికీ దీనికి సంబంధించి మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా సరైన రీతిలో స్పష్టత ఇవ్వకుండా నాన్సుడు ధోరణి అవలంబిస్తుండడం కొస మెరుపు. అటు ఇటు తిరిగి చివరకు కాళేశ్వరం వ్యవహారం శ్వేత పత్రాలు వెల్లడించేదాకా వచ్చింది. వైట్ పేపర్ ను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా వెల్లడించేందుకు సిద్ధమైంది. అదే జరిగిన పక్షంలో ఒక్కసారిగా రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కనుంది. ఒక దశలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ భారత ప్రధానమంత్రిని మేడిగడ్డ రావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. మరో అడుగు ముందుకు వేసి సి.బి.ఐ విచారణకు డిమాండ్ చేశారు. దీంతో వడివడిగా ఆరోపణాస్త్రాలు సందించిన రేవంత్ రెడ్డి, అధికార పగ్గాలు చేపట్టగానే , కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధించిన స్పీడును తగ్గించారనే ప్రచారం ఉంది. ఇప్పటికే ఇరిగేషన్ శాఖలో భారీ ప్రక్షాళనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర లేపడంతో కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం మరోసారి హాట్ టాపిక్ గా మారింది




# పార్లమెంట్ ఎన్నికల్లోనూ ప్రచార అస్త్రమే

## సిబిఐ విచారణ తో పాటుప్రధాని నరేంద్ర మోడీని స్వయంగా సందర్శించాలని అప్పట్లో టిపిసిసి అధ్యక్షుడి హోదాలో కోరిన రేవంత్ రెడ్డి

- ప్రాజెక్టులపై శ్వేత పత్రం పేరుతో మళ్లీ హడావుడి
- రాజకీయ సుడిగుండంలో కాళేశ్వరం ప్రాజెక్టు విలవిల
- విచారణల పేరుతో సాగతీత తప్పదా!
- ముఖ్యమంత్రి అడుగులు వ్యూహాత్మకమా? తిరోగమనమా?
- మేడిగడ్డపై నిగ్గు తేలేనా!
- కాళేశ్వరం అవినీతిపై స్పష్టత వచ్చేనా ?


తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన ప్రచార అస్త్రంగా పాలక పక్షానికి మారే అవకాశాలు సుస్పష్టం. ఫలితంగానే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించడం జరు గుతున్నదనే వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. నేరుగా సిబిఐ విచారణను కోరకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం విశేషం. సి.బి.ఐ విచారణతో పాటు ఒక దశలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకించి నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సమర్పించిన నివేదికను ఎన్నికల్లో ప్రధాన ప్రచార అస్త్రంగా చుకోవడం ద్వారా కృతకృత్యులయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో సైతం అదే జోరు కనిపించే అవకాశాలు లేకపోలేదనే అభిప్రాయ%శీ% సర్వత్రా వినవస్తోంది. మరోవైపు దీనికి సంబంధించి కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిని రాజకీయ కోణంలో స్పృశిస్తున్నారనే విమర్శలు సైతం లేకపోలేదు. ఫలితంగానే ఈ వ్యవహారంలో సాగదీత మరికొన్ని నెలల పాటు ఉంటుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీని కోలుకోకుండా దెబ్బతీసే క్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం వ్యూహాత్మకంగానే అడుగులు వేస్తున్నాదని చెబుతున్నారు. కేంద్ర సంస్థల దర్యాప్తును కోరుతూ ఇప్పటికే కాంగ్రెస్ నేత గోపిశెట్టి నిరంజన్ దాఖలు చేసిన కేసు చీఫ్ జస్టిస్ బెంచ్ వద్ద కొనసాగుతోంది. ఆ అంశం అలా ఉండగానే, మరోవైపు జ్యుడిషియల్ విచారణ అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అది సాధ్యం కాకపోవడంతో తాజాగా రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారు. ఈ ప్రతిపాదన వాస్తవ రూపం దాల్చిన పక్షంలో పార్లమెంట్ ఎన్నికలలోపు స్పష్టత వచ్చే అవకాశాలు లేవు.

### హస్తినలో

వాస్తవానికి గత నవంబర్ మొదటి వారంలో ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుంగిన మేడిగడ్డ బ్యారేజీని సందర్శించాల్సిందిగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరారు. పగుళ్లు సంభవించడం, పిల్లర్లు కుంగిపోవడాన్ని ప్రస్తావించారు. ప్రధానిని కోరడమే కాకుండా మరో అడుగు ముందుకు వేసి సిబిఐ విచారణను జరిపించాలని ప్రత్యేకంగా కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కఠిన చర్యలు ఉంటాయని కూడా అదే రోజు రేవంత్ రెడ్డి ప్రకటించారు. నవంబర్ 7 లేదా 11వ తేదీన లేదా మరొక తేదీన మేడిగడ్డను సందర్శించాలని, సిబిఐ విచారణకు తక్షణమే ఆదేశాలు కూడా ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లో భారీ అవినీతి జరిగిందని , అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర ఉందని కూడా ఆరోపించారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికపై కేసీఆర్ పెదవి విప్పడం లేదని ధ్వజమెత్తారు. డిజైనింగ్ మరియు క్వాలిటీ విభాగాలలో కెసిఆర్ డొల్లతనం బయటపడిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై శ్వేత పత్రాన్ని కూడా విడుదల చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల అధికారులతో కాళేశ్వరంపై విచారణకు కమిటీని నియమించాలని కూడా కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేసీఆర్ సర్కారుకు అండగా నిలుస్తున్నదని కూడా ఆరోపించారు. నిష్పాక్షిక విచారణకు ముఖ్యమంత్రి మరియు అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్ రావులను పదవుల నుంచి తొలగించాలని కోరారు. కాంట్రాక్టర్ల నుంచి పెద్ద ఎత్తున లంచాలు దిగమింగారని, కెసిఆర్ ఫైనాన్షియల్ టెర్రరిస్ట్ గా మారారని పేర్కొన్నారు. ప్రాజెక్టు వ్యయం కూడా ఇష్టం వచ్చినట్టుగా పెంచారని అన్నారు. ఇలాంటి తరుణంలో సిబిఐ విచారణ కోసం కాంగ్రెస్ నేత కోర్టులో వేసిన కేసుకు కట్టుబడి ఉండకుండా, ప్రభుత్వం తరఫున సిబిఐ విచారణ కోరకుండా ముఖ్యమంత్రి తాత్సారం చేయడంలోని ఔచిత్యం ఏమిటో అవగతం కావడం లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నది.

### శ్వేత పత్రంతో హడావుడి

ఇదిలా ఉండగా తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఇదే సమావేశాలలో తెలంగాణ రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈనెల 13వ తేదీ వరకు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు కొనసాగనున్నాయి. ఇంత కొద్ది సమయంలో రాష్ట్ర బడ్జెట్ పై చర్చ జరగాల్సి ఉంది. మరోవైపు ఇరిగేషన్ ప్రాజెక్టులపై శ్వేత పత్రం అంటూ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించడం చర్చనీయాంశంగా మారింది.



### సవాల్ కు సై అంటున్న విపక్షం

ఇరిగేషన్ ప్రాజెక్టులపై ప్రభుత్వంపై ఎదురుదాడికి ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి పార్టీ సన్నద్ధమవుతున్నది. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ విమర్శలను తిప్పికొట్టేందుకు ఇప్పటికే సర్వసన్నద్ధమైంది. దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలోకి కూడా వెళ్లాలని, వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే చలో నల్లగొండకు పిలుపునివ్వగా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కాబోతున్నారు. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలోని ఇరిగేషన్ రంగం వ్యవహారం రాజకీయ రణ రంగాన్ని తలపింప చేయనున్నది.


### అందివచ్చిన అంశంగా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక

మేడిగడ్డ బ్యారేజీ ఘటన నేపథ్యంలో సంభవించిన అనంతర పరిణామాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత పాజిటివ్ గా మారాయనడం అతిశయోక్తి కాదు. బ్యారేజ్ వద్ద కుంగిన ఘటనకు సంబంధించి ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి నెలకొంది. నేషనల్ డ్యా%శీ% సేఫ్టీ అథారిటీకి చెందిన ఆరుగురు సభ్యుల నివేదిక ప్రకారం ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్ మెయింటెనెన్స్ వైఫల్యం వల్లే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిందని నిర్ధారించడం జరిగింది.బ్యారేజీ వైఫల్యం వల్ల ప్రజా జీవితానికి ,.ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టమని పేర్కొన్న అథారిటీ,ఇప్పుడున్న పరిస్థితుల్లో బ్యారేజ్‌ను ఉపయోగించడానికి అవకాశం లేదని నివేదికలో స్పష్టం చేసింది.పిల్లర్లు కుంగిపోవడానికి బ్యారేజి పునాదులకింద ఇసుక కొట్టుకుపోవడంవల్లే కుంగిపోయిందని ఆ నివేదికలో పేర్కొంది. కాళేశ్వరంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరకొర సమాచారం అందించిదని,తాము అడిగిన 20 అంశాలకు 11 అంశాలకు మాత్రమే సమాధానం ఇచ్చిందని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ తన నివేదికలో ఆరోపించింది. ఇన్స్ట్రుమెంటేషన్ , వర్షాకాలం ముందు తర్వాత ఇన్స్పెక్షన్ రిపోర్టులు, కంప్లేషన్ రిపోర్టులు, క్వాలిటీ రిపోర్టులు, థర్డ్ మానిటరింగ్ రిపోర్టులు, భౌగోళిక సమాచారం, వర్షాకాలం ముందు తర్వాత నది కొలతలను చూపించే స్ట్రక్చరల్ డ్రాయింగ్‌లపై తెలంగాణ సర్కార్ తమకు సమాచారం ఇవ్వలేదని తెలిపింది. ఒకవేళ సమాచారాన్ని దాచిపెట్టినట్లయితే చట్టపరమైన చర్యలకు తీసుకునే అవకాశం కూడా తమకు ఉంటుందని డ్యామ్ అథారిటీ పేర్కొన్నది. ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ ఆపరేషన్ మెయింటెనెన్స్ వైఫల్యం వల్లే మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయాయని, బ్యారేజ్ పునాది కింద ఉన్న ఇసుక కొట్టుకుపోయిందని, ఫౌండేషన్ మెటీరియల్ పటిష్టంగా లేదని, బ్యారేజ్ లోడ్ వల్ల కాంక్రీట్ బ్రేక్ అయిందని అథారిటీ నివేదిక స్పష్టం చేసింది.“బ్యారేజీని స్థిరమైన నిర్మాణంగా నిర్మించలేదు. బ్యారేజీ వైఫల్యం వల్ల ఆర్థిక వ్యవస్థకు ప్రజా జీవితానికి తీవ్ర ప్రమాదం. బ్యారేజీ బ్లాక్ లలో సమస్య వల్ల మొత్తం బ్యారేజ్ని ఉపయోగించడానికి అవకాశం లేదు. ఈ దశలో రిజర్వాయర్ నింపితే బ్యారేజ్ మరింత కుంగుతుంది” అని పేర్కొనడం జరిగింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లపైనా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఆందోళన వ్యక్తం చేసింది. “మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్ల నిర్మించారు. ఈ రెండు ప్రాజెక్టులలో ఇవే పరిస్థితిలో వచ్చే అవకాశం ఉంది. వెంటనే యుద్ధ ప్రాతిపదికన అన్నారం, సుందిళ్లను తనిఖీ చేయాలి. అన్నారం, సుందిళ్లలో కూడా ఇదే తరహా సమస్యలు ఉన్నాయి” అని తన నివేదికలో డ్యామ్ అథారిటీ పేర్కొంది.

**–వి .వీరాంజనేయులు , తెలంగాణ బ్యూరో ప్రతినిధి , హైదరాబాద్**

### రేవంత్ రెడ్డికి వరం

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ , కెసిఆర్ పై విరోచిత పోరాటాన్ని కొనసాగించిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు , మేడిగడ్డ అంశాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లారు . ఢిల్లీ వేదికగా కూడా గట్టిగా స్పందించారు. వాస్తవానికిమేడిగడ్డ బ్యారేజ్ 2019లో నిర్మించబడింది. 2023 అక్టోబర్ 21వ తేదీన బ్యారేజ్ పునాది భారీ శబ్దంతో కుంగిపోయింది. జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయిన ఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారులు కూడా ఉన్నారు. ఈ కమిటీ అక్టోబర్ 24వ తేదీన మేడిగడ్డ డ్యామ్‌ను సందర్శించింది. అక్టోబర్ 25వ తేదీన తెలంగాణ ప్రభుత్వం నుంచి 20 అంశాలపై సమాచారాన్ని కోరింది. కానీ, సర్కార్ పూర్తి సమాచారం ఇవ్వలేదు. అక్టోబర్ 29లోపు పూర్తి డేటాను ఇవ్వకపోతే బ్యారేజీ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించిందని భావించాల్సి వస్తోందని కమిటీ చెప్పినా కూడా తెలంగాణ సర్కార్ పట్టించుకోలేదు. ఈ సందర్భంలోనే రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హోదాలో అప్పటి తెలంగాణ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని సందర్శించాలని కోరడంతో పాటు సిబిఐ విచారణకు డిమాండ్ చేశారు. అయితే ఎన్నికల సమయంలో ఉన్న వేగం ఇప్పుడు లేదు అనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.



యుక్త వయస్సులో ఉన్న దంపతులు పెళ్లి అయిన ఏడాదిలో సంతానం కలగకపోతే వంధ్యత్వం లేదా సంతానలేమి సమస్యగా పరిగణిస్తారు. అలాంటి జంటలు మానసికంగా కుంగిపోకుండా, ఏళ్ల తరబడి మదనపడకుండా, సమాజం వేలెత్తి చూపుతుందని అతిగా ఆలోచించకుండా వెంటనే సంతాన సాఫల్యత కోసం వైద్యులను సంప్రదిస్తే మంచిదని సలహా కూడా ఇస్తున్నారు. సంతానలేమి లేదా వంధ్యత్వం (ఇన్ఫెర్టిలిటీ) అనేది ప్రపంచ గంభీర సమస్యగా పరిణమిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 8 – 10 శాతం వరకు జంటలు సంతానలేమితో బాధపడుతున్నారు. ప్రపంచవ్యాప్తం గా ప్రతి ఏట 60 – 80 మిలియన్ల జంటలు, అందులో 25 శాతం (15 – 20 మిలియన్లు) భారత జంటలు సంతానలేమితో సతమతం అవుతున్నా రు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని ప్రతి నలుగురు జంటల్లో ఒక జంట వంధ్యత్వం అనబడే చిక్కులో పడవచ్చని డబ్ల్యూహెచ్ఓ తెలియజేస్తున్నది. సంతానలేమి సమస్య ఉన్న వారిలో అత్యధికులు సరైన చికిత్సతో లేదా జీవన విధానాల మార్పులతో సంతానం పొందవచ్చని తెలుసు కోవాలి. పేద దేశాల్లో ఏడాదికి 6.9 – 9.3 శాతం వరకు సంతానలేమి కేసులు బయట పడుతుండగా ఆఫ్రికన్ దేశాల్లో 9 శాతం జాంబియాలో, 11.8 శాతం కేసులు

## సంతానలేమి సంక్షోభంలో భారత దంపతులు !

ఘానాలో, ఇథియోపియాలో 21.2 శాతం, నైజీరియాలో 30 శాతం వరకు వంధ్యత్వ నమోదు అవుతున్నాయి. ఆసియా, లాటిన్ అమెరికాల్లో 8 – 12 శాతం వరకు వంధ్యత్వ వ్యాప్తి కనిపిస్తున్నది.

భిన్నత్వంలో ఏకత్వానికి చిరునామాగా నిలుస్తున్న భారతంలో సంతానలేమి కేసులు 15 శాతం వరకు ఉన్నట్లు గమనించారు. ఇక్కడ విభిన్న ఆచారాలు, పండుగలు, సంప్రదాయాలు, జీవన నాణ్యత (క్వాలిటీ ఆఫ్ లైఫ్), ప్రజారోగ్య సౌలభ్యం, వాతావరణ కాలుష్యం, అవగాహన తక్కువగా ఉన్న గ్రామీణ గిరిజన తెగలతో ముడిపడి ఉన్న సంతానలేమి క్రమంగా పెరుగుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. శారీరక సమస్యలు, రుతుస్రావం, అంటువ్యాధులు, రుతుస్రావ శుభ్రత, జీవనశైలి అంశాలు, పెళ్లి వయస్సు, పిల్లల్ని కనడాన్ని సంవత్సరాల పాటు ఆలస్యం చేయడం , సాంఘీక ఆర్థిక పరిస్థితులు, వృత్తిపరమైన ప్రమాదకర వాతావరణాలు, ఒత్తడి, స్థూలకాయం లాంటి కారణాలను సవరించుకొనుట ద్వారా సంతానలేమి సమస్య నుంచి బయట పడవచ్చు. పట్టణాలతో పోల్చితే పల్లెల్లో ప్రాథమిక సంతానలేమి కేసులు తక్కువగా నమోదు అవుతున్నాయి. పట్టణ మహిళలు పెళ్లిళ్లు ఆలస్యంగా చేసుకోవడం, పెళ్లి తర్వాత పిల్లల్ని ఆలస్యంగా కనడం, ఒత్తిడితో కూడిన జీవనశైలి, స్థూలకాయం, అతిగా జంక్ ఫుడ్ తినడం, పొగత్రాగడం, ఆల్కహాల్ సేవనం, మాదకద్రవ్యాల అలవాటు, పోషకాహార లోపం లాంటి కారణాలతో సంతానలేమి క్రమంగా పెరుగుతున్నది. మహిళలో సక్రమమైన రుతుచక్రం, సాధారణ గర్భాశయం (యుటిరస్), సక్రమంగా పని చేసే అండాశయం (ఓవరి), ఫలోపియన్ ట్యూబ్ తెరిచి ఉండడం, స్పెర్మ్ కౌంట్ సరిగ్గా ఉండడం, చురుకైన స్పెర్మ్ ఉండడం లాంటి అంశాలు సంతానం కలగడా నికి దోహదపడుతాయి. సంతానలేమి సమస్యలతో భారత యువ జంటలు మదన పడుతున్నారు. వంధ్యత్వం నేడు వ్యక్తిగత, ప్రజా సమస్యగా మారుతున్నది. ఈ సమస్యతో జంటలు మానసికంగా ఒత్తిడికి గురి కావడం, సామాజిక కళంకం అనుభవిస్తున్నారు. ఒవేరియన్ నిల్వలుపడిపోవడం, పిసిఓడి, ఫలోపి యన్ ట్యూబ్ మూసుకు పోవడం, గర్భాశయ సమస్యలు, దీర్ఘకాలం గర్భాశయ శోథం (సెర్విసైటిస్), పలు కారణాలతో లౌంగిక సంబంధాలకు దూరంగా ఉం డడం లాంటి కారణాలు మహిళల సంతానలేమికి దారి తీస్తున్నాయి.సంతానలేమి కి పురుషులు, స్త్రీలు సమాన బాధ్యతలను స్వీకరించాలి. మగ వారిలో 30 శాతం మందిలో స్పెర్మ్ కౌంట్ కారణంగా మహిళలు గర్భవతులు కావడం కష్టం గా ఉంటున్నది. సంతానం కలగని యెడల వెంటనే ఇన్ఫర్టిలిటీ స్పెషలిష్టును సంప్రదించి తగు వైద్య సూచనలను పాటిస్తూ సంతానం పొందవచ్చని గమనిం చాలి. పునరుత్పత్తి పరిశోధనల ఫలితంగా స్పెర్మ్‌లు/ఎగ్స్‌ను నిలువ ఉంచడం సులభం కావడంతో ఐవిఎఫ్ (ఇన్ విట్రో ఫర్టిలైజేషన్), ఎగ్‌డొనేషన్, సర్రోగసీ, ఐయుఐ, ఎఫ్ఈటి లాంటి సంతానోత్పత్తి మార్గాలు అందుబాటులోకి వచ్చాయి. నేడు సంతానలేమికి సరైన సమాధానంగా ఖరీదైన ఐవిఎఫ్ వైద్య కేంద్రాలు మన నగరాల్లోబారులు తీరుతున్నాయి. గత ఐదేళ్లలో 20 శాతం వరకు ఐవిఎఫ్ కేంద్రా లు/కేసులు పెరగడం గమనించగా, రానున్న ఐదేళ్లలో మరో 20 శాతం వరకు పెరగవచ్చని అంచనా. భారత్‌లో ఏడాదికి 3 లక్షల వరకు ఐవిఎఫ్ చికిత్సలు జరుగుతూ సంతానం పొందగలుగుతున్నారని తెలుస్తున్నది. అత్యంత సక్సస్ రేటుతో సంతాన భాగ్యం కలిగిస్తున్న ఐవిఎఫ్ ప్రక్రియ ప్రపంచ జంటలకు తక్కువ ఖర్చుతో సంతానం కలిగించే వరప్రదాయినిగా మారాలని కోరుకుందాం. పిల్లలు కలగని జంటలు వైద్యులను సంప్రదించాలని కోరుతున్నారు. మన జీవన విధానాలు, అలవాట్లు, ఆరోగ్యకర వాతావరణాలను మార్చుకుంటూ సహజ సిద్ధంగా ఆరోగ్యకర సంతానాలను పొందడానికి ప్రయత్నించడం ప్రధానమని తెలుసుకోవాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఈ పొత్తు బంధాలు వికసించినట్టేనా?

■ ఏపీలో వేగంగా మారుతున్న రాజకీయాలు ■ గత ఐదేళ్లుగా కమలం సొంతంగా ఎదిగే యత్నం విఫలం ■ జగన్‌ని ధీటుగా ఎదురుకునేందు జనసేనాని వ్యూహం ■ బిజెపితో టిడిపి సయోధ్య కుదిరినట్టే కనిపిస్తోంది ■ బాబు, పవన్, షాలు మరోమారు భేటీకి అవకాశం ■ పొత్తుతో ఇరు పార్టీలకు లాభమనే అందరి నమ్మకం ■ ఇప్పటికే అండమాన్ మున్సిపల్ ఎన్నికలలో బిజెపి-టిడిపి సయోధ్య

బి వెంకట రమణ
94407 40015

ఏపీలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంది. ఈ క్రమంలో ఏపీలో అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాయి. ఏపీలో మళ్లీ అధికారంలోకి రావాలని వైసిపి ప్రయత్నం చేస్తుంటే, ఎలాగైనా ఈసారి వైసీపీని గద్దె దించాలని తెలుగుదేశం పార్టీ శతవిధాల ప్రయత్నం చేస్తోంది. ఈ సమయంలోనే టిడిపి ఈసారి ఎన్నికలకు పొత్తులతో వెళ్లాలని నిర్ణయం తీసుకుంది.నిన్న మొన్నటి వరకు విపక్షాల నడుమ నెలకొన్న సందిగ్ధత మెల్లగా వీడిపోతోంది. బీజేపీతో సయోధ్య కోసం టీడీపీ కొన్నేళ్లుగా చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి వచ్చాయి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన,టీడీపీ కూటమిలోకి బీజేపీకి కూడా రానుంది. పార్టీల మధ్య సీట్ల సర్దుబాటే మిగిలి ఉంది. రాజకీయపార్టీల మధ్య పొత్తుల బంధం వికసిస్తోంది.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం బీజేపీ–జనసేన కనీసం 7 నుంచి 9 పార్లమెంటు స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తోంది. గణనీయమైన స్థాయిలో ఎమ్మెల్యే సీట్లను కూడా బీజేపీ కోరుతోంది. 2018లో ప్రత్యేక హెూదా కోసం ఎన్డీఏ కూటమి నుంచి బయటకు వచ్చిన టీడీపీ తిరిగి కూటమిలో చేరేందుకు రెడీ అయ్యింది. ఆ పార్టీతో పొత్తుతో లాభనష్టాలపై బేరీజు వేసుకుని అడుగులు వేస్తోంది.

ఏపీలో ప్రస్తుతం బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే కూడా లేరు. 2014లో ఆ పార్టీకి పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉండేది. టీడీపీ తెగదెంపులు చేసుకున్న తర్వాత రెండు పార్టీలు ఘోరంగా నష్టపోయాయి. ఏపీలో బీజేపీ రాజకీయంగా ఎదగలేక పోవడానికి టీడీపీనే కారణమని అప్పట్లో బీజేపీ భావించింది. దీంతో కాపు సామాజిక వర్గం ద్వారా సొంతంగా ఎదగడానికి గత ఐదేళ్లుగా తీవ్ర ప్రయత్నాలు చేసింది. సోము వీర్రాజుకు పార్టీ పగ్గాలను కూడా అప్పగించింది. ఏపీలో ప్రధాన ప్రతిపక్ష స్థానంలోకి రావడానికి చేసిన ఏ ప్రయత్నం నెరవేరలేదు.2024 ఎన్నికల్లో సొంతంగా పోటీ చేసిన ఫలితం సాధించలేని పరిస్థితి బీజేపీకి ఉంది. మరోవైపు వైసీపీతో లోపాయి కారీ ఒప్పందాలు ఉన్నాయనే విమర్శల్ని బీజేపీ ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో సొంతంగా పార్టీని ఎన్నికలకు తీసుకెళ్లినా ఫలితం ఎలా ఉంటుందో స్పష్టం కావడంతోనే ఆ పార్టీ పొత్తులకు సుముఖత తెలిపినట్టు తెలుస్తోంది. బీజేపీ రాష్ట్ర నాయకత్వం కూడా పార్టీని పొత్తుల విషయంలో ఒప్పించగలిగినట్టు చెబుతున్నారు.ఇక ఈ క్రమంలో పొత్తులలో భాగంగా బిజెపికి స్థానాలు కేటాయించవలసి వస్తే మళ్లీ తెలుగు తమ్ముళ్లు తమ టికెట్లు పోతాయేమో అన్న బెంగతో ఉన్నారని తెలుస్తుంది. అయితే పొత్తులో భాగంగా జనసేనకి , బిజెపికి ఎన్ని సీట్లు త్యాగం చేసే అవకాశం ఉందని చర్చ జరుగుతుంది

దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇండియా కూటమితో జట్టు కట్టడం కంటే బీజేపీకి దగ్గర కావడమే మేలని చంద్రబాబు భావిస్తున్నారు. గత కొన్నేళ్లుగా బీజేపీతో సయోధ్య కోసం రకరకాల ప్రయత్నాలు చేశారు. అయితే 2018లో బీజేపీతో తెగదెంపులు చేసుకున్న తర్వా త చంద్రబాబు పెద్ద ఎత్తున బీజేపీ పెద్దల్ని విమర్శించడం సయోధ్యకు అవంతరంగా మారింది.దక్షిణ భారతదేశంలో భారతీయ జనతా పార్టీకి అధికారం అందించిన ఏకైక రాష్ట్రం కర్ణాటకతో పాటు ఇటు తెలంగాణలోనూ తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవడం ఆ పార్టీ అగ్రనాయకత్వాన్ని ఆలోచనలో పడేసింది. ఈ ఓటమితో 'బీజేపీ ముక్త్ దక్షిణ్ భారత్' (బీజేపీ రహిత దక్షిణ భారతదేశం) పరిస్థితి ఏర్పడింది ఏపీలో పొత్తుల కారణంగా తెలంగాణలో ఉన్న తెలుగుదేశం ఓటుబ్యాంకు




బీజేపీకి అండగా నిలుస్తుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రెండు ప్రధాన పార్టీలు కేంద్రంలో బీజేపీ సర్కారుకు అన్ని విషయాల్లోనూ మద్దతిస్తున్నాయి.

ఈ పరిస్థితిలో ఓ ఒకరి పక్షాన నిలిచినా.. మరొకరిని దూరం చేసుకున్నట్టే అవుతుందని కూడా కమలనాథులు ఇంతకాలం భావించారు. మొత్తంగా మొదట జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ప్రయోజనం కల్గించేలా తెలుగుదేశం సహకరిస్తే.. ఏపీలో తెలుగుదేశం పార్టీకి ప్రయోజనం కల్గించేలా తాము సహకరిస్తామని బీజేపీ అగ్రనాయకత్వం చెబుతున్నట్టుగా తెలిసింది. వాస్తవానికి తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతో పొత్తుల గురించి ఇంకా ఎలాంటి నిర్ణయం జరగనప్పటికీ.. అండమాన్ లో మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని తెలుగుదేశం, బీజేపీలు పంచుకున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో విడివిడిగానే పోటీ చేసిన రెండు పార్టీలు.. ఎన్నికల అనంతరం పొత్తులు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తం 24 వార్డుల్లో బీజేపీ 10, కాంగ్రెస్ 10, తెలుగుదేశం 2, ఒక స్వతంత్ర అభ్యర్థి, డీఎంకే ఒక వార్డుల్లో గెలుపొందాయి. మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని దక్కించుకోవాలంటే సగం కంటే ఎక్కువ మద్దతు కావాలి. తమకున్న 10 మంది కౌన్సిలర్లకు తోడు ఒక స్వతంత్ర అభ్యర్థిని కలుపుకున్నప్పటికీ ఉపయోగం లేదు. ఈ పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ బీజేపీకి మద్దతిచ్చింది. ఇదొక శుభపరిణామం అంటూ బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ట్వీట్ చేయడం అప్పట్లోనే చర్చనీయాంశంగా మారిందని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో బీజేపీలో ఉన్న చంద్రబాబు సన్నిహితులతో పాటు ఇతర మార్గాల్లో చేసిన ప్రయత్నాలు ఫలించాయి. బీజేపీ మిత్ర పక్షమైన జనసేన కూడా తన వంతు పాత్ర పోషించింది. ఏపీలో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వకూడదనే లక్ష్యాన్ని వివరించడంలో పవన్ విజయం సాధించారు. ఏపీ బీజేపీ, జనసేన నాయకుల ఒత్తిడి కూడా టీడీపీతో పొత్తు విషయంలో ప్రభావం చూపించాయి. పొత్తులలో భాగంగా జనసేన బీజేపీలకు 40 స్థానాలు ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధమైనట్టు సమాచారం. అయితే వారు 55 నుండి 60 స్థానాలు కోరుకోవటంతో దీంతో ఆయా స్థానాలపై ఆశలు పెట్టుకున్న నాయకులు, ఇప్పటి వరకు కార్యక్రమాలు చేపట్టిన నాయకులు, చంద్రబాబు సభలకు ఖర్చులు చేసిన నాయకులు తమ పరిస్థితి ఏమిటని ఆందోళనలో ఉన్నారు. తమకు టికెట్ ఇస్తారో.. ఇవ్వరో అంటూ.. ఏమి జరుగుతుందని ఆరా తీస్తున్నారు.

విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎన్డీయేలో చేరాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆహ్వానించినట్టు చంద్రబాబు పార్టీ ముఖ్యులకు వివరించారు.టీడీపీకి ఉన్న పరిమితులు,ఇతర సమస్యలపై అమిత్‌షాతో చర్చించినట్టు వారికి తెలిపారు. బీజేపీ ఉద్దేశాలు, అభిప్రాయాలను అమిత్‌షా తనకు వివరించారని, ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్డీఏలో చేరాల్సి రావొచ్చనే అభిప్రాయాన్ని టీడీపీ నేతలకు చంద్రబాబు వివరించారు. అమిత్ షా ఆహ్వానం మేరకు ఎన్డీయేలో చేరడానికి చంద్రబాబు సానుకూలంగా ఉన్నారనే అభిప్రాయం బాబు మాటల్లో వ్యక్తమైందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఇప్పుడు చంద్రబాబు జనసేనతో పాటు బీజేపీతో పొత్తుకు రెడీ కావటం తెలుగు తమ్ముళ్ళకు నచ్చటం లేదనిపిస్తోంది.. ఇప్పుడు బీజేపీ నేతలకు కూడా టికెట్లు కేటాయించాల్సిన పరిస్థితితో ఏం చేయాలో అర్థం కాక తమ టికెట్ విషయంలో తెలుగు తమ్ముళ్లు మల్లగుల్లాలు పడుతున్నారు. బాబు మాత్రం సొంత పార్టీ నేతల అంతర్మధనాన్ని పట్టించుకోకుండా పొత్తులపైనే ఆశలు పెట్టుకున్నారు. కేంద్రంలో మళ్లీ ఎన్డీయే ప్రభుత్వమే ఏర్పాటయ్యే సూచనలు కనిపిస్తున్నాయని, కారణాలు ఏమైనా బీజేపీ ఆహ్వానాన్ని అందుకుని ఎన్డీయేలో చేరితే రాష్ట్రానికి మంచి జరుగుతుందని, టీడీపీకి అనివార్యమైన రాజకీయ పరిస్థితి నెలకొందని చంద్రబాబు పార్టీ నేతలతో చెప్పినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో టీడీపీకి రాజకీయంగా ఉన్న ఇబ్బందులు, ఇతర సమస్యల గురించి అమిత్ షాతో చర్చించినట్టు పార్టీ నేతలకు చంద్రబాబు వివరించారు.

'ఏపీలో మైనారిటీ వర్గాలు గతంలో వైసీపీకి మద్దతు ఇచ్చేవని, ఐదేళ్లలో జగన్ పాలన చూసిన తర్వాత ఆ వర్గాలు ఇప్పుడు టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారని, టీడీపీ ఎన్నికల సమయంలో ఎన్డీయేలో చేరితే వారు మళ్లీ వైసీపీ వైపు వెళ్తారనే అనుమానాలు కూడా బాబు వ్యక్తం చేసినట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో సామాజిక సమీకరణలు, ఓటు బ్యాంకులపై విస్తృత చర్చ జరిగిందని, మైనారిటీ వర్గాలను కొన్ని పార్టీలు రెచ్చగొడుతున్నాయని, సరైన పద్ధతిలో వారికి మన ఆలోచనలను వివరిస్తే దరి చేర్చుకోవచ్చని అమిత్ షా అభిప్రాయపడ్డారని బాబు తమ పార్టీ నేతలకు చెప్పారు. టీడీపీని ఎన్డీఏ కూటమిలోకి ఆహ్వానించారని, పార్టీ నేతలతో మాట్లాడి తుది నిర్ణయం చెబుతానని చెప్పినట్టు చంద్రబాబు పార్టీ ముఖ్య నేతలకు వివరించారు. దీంతో ఎన్డీఏ కూటమిలోకి టీడీపీ చేరిక లాంఛనమేనని చెబుతున్నారు. గతంలో జరిగిన వాటిని వదిలేసి కొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించాలనే ఉద్దేశం అమిత్ షా వ్యక్తం చేసినట్టు చంద్రబాబు పార్టీ నేతలకు వివరించారు. టీడీపీ ముఖ్య నాయకులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ–బీజేపీ కూటమి అభ్యర్థిని బరిలో దింపే ప్రతిపాదన కూడా ఉన్నట్టు చెబుతున్నారు.

అమిత్ షా , జేపీ నడ్డాలతో చంద్రబాబు భేటీ ముగిసిన తర్వాతి రోజే సీఎం జగన్ కు ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అపాయింట్ మెంట్ ఖరారైందని ఆయనకు సమాచారం వచ్చింది. దీంతో గురువారం సాయంత్రం ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ప్రధానితో భేటీ అని ప్రచారం జరిగినప్పటికీ అమిత్ షాను కూడా కలిశారు. అక్కడే అసలు రాజకీయం ఉందన్న అభిప్రాయం ఏపీ రాజకీయాల్లో వినిపిస్తోంది. భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని.. చంద్రబాబుతో భేటీ విషయంలో అంత సంతృప్తికరంగా లేకపోవడంతోనే ఉన్న పళంగా జగన్ కు అపాయింట్ మెంట్లు ఖరారు చేశారని అంటున్నారు. వైసీపీ అధినేత, సీఎం జగన్ తో ఖచ్చితంగా రాజకీయాలే చర్చించి ఉంటారని.. అంచనా వేస్తున్నారు.

ఏపీలో ఇరవై ఐదు లోక్ సభ సీట్లు ఉన్నాయి. ఏ పార్టీ గెలిచినా ఆ సీట్లన్నీ బీజేపీకే మద్దతుగా ఉంటాయి. సీఎం జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా నేరుగా చెప్పకపోయినా అదే విధంగా మద్దతు ఇచ్చారు. బేషరతుగా మద్దతు ఇచ్చి బీజేపీ హైకమాండ్ పెద్దల అభిమానాన్ని చూరగొన్నారు. ఈ విషయంలో జగన్ పై వ్యతిరేకత పెంచుకోవాల్సిన అవసరం బీజేపీ హైకమాండ్ కు లేదు. ఇప్పటికిప్పుడు టీడీపీతో జత కట్టడం ద్వారా వైసీపీకి వ్యతిరేకవ్వాల్సిన అవసరం ఏముందన్న ఆలోచన కూడా బీజేపీ హైకమాండ్ కు ఉండొచ్చని చెబుతున్నారు. ఏదో ఓ పార్టీతో పొత్తులో వెళ్లడం వల్ల మరో పార్టీ వ్యతిరేకం అవుతుంది. అలాంటి పరిస్థితిని ఎందుకు కల్పించుకోవాలని బీజేపీ ఆలోచిస్తున్నట్లుగా చెబుతున్నారు.

# చైనా బుట్టలో మాల్ దీవ్స్

■ రాడర్ స్టేషన్స్, నిఘా విమానాల వ్యవస్థను అందించిందే భారత్ ■ భారత్ చేసిన సాయాన్ని మరిచిన మయుజ్జ ■ చైనా బాసట చూసుకునే ఇండియాపై విషం ■ లక్షదీవులను భారత్ అభివృద్ధి చేయాలనుకోవటంపై విద్వేషం ■ అనుచితంగా విమర్శలతో మూల్యం చెల్లించుకున్న మాల్దీవులు



- కనుమ ఎల్లారెడ్డి
93915 23027

మా ల్ దీవుస్ అధ్యక్షుడు మయుజ్జ భారత్ పట్ల వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్నారు. గతంలో భారత్ తో స్నేహ పూరిత విధానం అవలంభించిన అధ్యక్షులకు మయుజ పూర్తి తిరోగమనా సిద్ధాంతాన్ని ప్రదర్శిస్తున్నారు. భారత్ చేసిన సాయం విస్మరించింది. మాల్ దీవ్స్ కు రాడర్ స్టేషన్స్, నిఘా విమానాల వ్యవస్థను అందించిందే భారత్. ఇవి దీవులకు అత్యంత అవసరమైనవి. దీవుల అభివృద్ధికి, అక్కడ ఉన్న సైన్య బృందానికి , భారత్ సైన్యాలు సాంకేతిక సహాయాన్ని, రక్షణను అందిస్తున్నాయి. అటువంటి నైపుణ్య భారత్ సైన్యాన్ని దశల వారీగా వెన్నక్కు వెళ్ళాలి అని హుకుం జారీ చేసి తన అయిష్టతను వెల్లడించాడు. గతంలో ఏ అధ్యక్షుడు ఈ విధంగా వ్యవహరించలేదు. మయుజ్జ భారత్ ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో, దీని వెనుక ఎవరు ఉన్నారో భారత్ కు అవగతం అయింది. మరియు లక్షదీవులను భారత్ ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించి, లక్షదీవుల అందాన్ని, అక్కడి దీవుల సముదాయన్ని కొనియాడుతూ భారత్ పర్యాటకులకు ఓ సందేశం ఇచ్చారు. లక్ష దీవులు భారత్ లో అత్యంత సుందర దీవులని, మాల్ దీవులకంటే ఉన్నత మైనవి, లక్షదీవులను ప్రతి వారు సందర్శించాలని అంటే, అదేదో పెద్ద నెపం అన్న ధోరణిలో, మా దీవులకు గండి పడుతుందని, పర్యాటకులు రారు అని మాల్దీవుల మంత్రులు భారత ప్రధానిని అనుచితంగా విమర్శించారు. ఈ విమర్శను భారత్ పౌరులు సహించ లేకపోయారు. "మా దేశం, మా దీవులు, మా అందం " అని లక్షదీవులను పొగడితే వారికి వచ్చిన నష్టం ఏమిటో, దీనికి తగిన మూల్యమే మాల్ దీ వులు చెల్లించుకున్నాయి. భారత్ ప్రధానిని విమర్శించి నందుకు, భారత్ పౌరులు మాల్ దీ వుల పట్ల అయిష్టతను పెంచుకున్నారు. వారికి పర్యాటక ఆదాయం గణనీయంగా తగ్గి పాయింది. అందు నిమిత్తమే మయుజ్జ ప్రభుత్వం, భారత్ పట్ల ఎప్పుడు లేని విధంగా ప్రవర్తించింది. ఈ దిశలోనే ఆయన చైనా సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. చైనా పట్ల స్నేహాన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. ఈ విషయం పై అక్కడి పార్లమెంట్ లో కూడా మా యుజ్జా పై విమర్శలు చేశారు. అందుకు మయూజ్జా తగ్గక మా భూ భాగంలో ఉన్న భారత్ సైన్యలు పూర్తిగా మే 10 వ తేదీ నాటికి వెళ్ళాలి అని చెప్పడం, మా దేశ సార్వ బౌమత్వం ను రక్షించుకునే సామర్థ్యం మాకు ఉంది అని ప్రకటించడం, అందుకు ఇతర దేశాలతో దౌత్య చర్చలు జరుపుతున్నామని ప్రకటించారు. మా ల్ దీవులలో , అక్కడి రక్షణ వ్యవస్థకు భంగం కలుగరాదు అనే విషయం పైన మా ల్ దీవులు కోరితేనే భారత్ సైన్యం అక్కడ ఉంది కాని వాటి పై అధికరం చెలయించాలి అనే కోరిక భారత్ కు ఏనాడూ లేదు. ఇతర దేశాల సార్వబౌమాత్వము ను కాపాడుటే భారత్ విదేశాంగ లక్షణ మని అందరికీ తెలుసు. మాయుజ్జా భారత్ స్నేహాన్ని వీడి, చైనా పంచన చేరడం, చైనా, మా ల్ దీ వుల కు సహాయ సహకారాలు, ఆర్థిక సహాయం అందిస్తుంది అని చెప్పడం, ఆసియాలోనే అతి పెద్ద దేశం చైనాతో అంట కాగడం మాల్ దీవుల కు మేలు అని మయూజ్జా గ్రహించినట్లు ఉన్నారు. అయితే భారత్ ను దూరం చేసుకోవడం అక్కడి ప్రధాన పార్టీలు మాల్ దీవియన్ డెమోక్రటిక్ పార్టీ, ది డెమోక్రటిక్ పార్టీలు సుముఖంగా లేవు. భారత్ మాకు అత్యంత విశ్వనియ దేశం అని వారి భావన. చైనా ప్రలోబాలకు మయూజ్జా పడ్డారు అని ఆ పార్టీలు విమర్శించాయి. కాని మయూజ్జా చైనా కు అనుకూలంగానే ఉన్నారు. అందుకే భారత్ సైన్యం వెనక్కి వెళ్ళాలి అని ప్రకటించడం వెనుక చైనా హస్తం ఉందని తెలుస్తోంది. ఇటీవల మయూజ్జా ప్రసంగాన్ని కూడా రెండు ప్రధాన ప్రతి పక్ష పార్టీలు బహిష్కరించాయి. మా దేశంలో ఎవరి పెత్త నం ఉండదు అని మయూజ్జా ప్రకటించడం చైనా ను చూసుకొనే. ఎన్నో కష్ట కాలాలలో భారత్ చేసిన సాయాన్ని మాల్ దీవుల ప్రస్తుత అధ్యకుడు మయూజ్జా మరిచారు. ఇతను చైనా కు పూర్తిగా బద్దుడై మసలుతున్నాడు.

# భారత క్రికెట్ జట్టు పేస్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రాకు అగ్రస్థానం

భారత క్రికెట్ కు సంబంధించి ఎంతో మంది పేస్ బౌలర్లు టెస్టుల్లో పలు మార్లు అత్యుత్తమ ప్రదర్శన తో అలరించారు కానీ ఏనాడు కూడా భారత క్రికెట్ జట్టు తరపున మరే పేస్ బౌలర్ కూడా ఐసీసీ (అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ) బౌలింగ్ ర్యాంకింగ్స్ లో అగ్రస్థానాన్ని చేరుకోలేక పోయారు. అయితే ఆ లోటును ఇప్పుడు భారత క్రికెట్ పేస్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా తీరుస్తూ, భర్తీ చేస్తూ ఐసీసీ టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్ లో నంబర్ వన్ స్థానాన్ని అందుకున్న తొలి పేస్ బౌలర్ గా అవతరించడం ఎంతైనా హర్షణీయం. అంతేకాదు భారత క్రికెట్ కు సంబంధించి ఇది ఒక గొప్ప శుభ పరిణామం కూడా. ముఖ్యంగా విశాఖపట్నం లో ఇంగ్లాండ్ తో జరిగిన రెండో టెస్టులో బుమ్రా తన అద్భుతమైన పేస్ పదునుతో తొమ్మిది వికెట్లు ( 6 / 45,3 / 46) పడగొట్టి భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడంతో పాటు ' ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ ' పురస్కారం సైతం అందుకున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఖాతాలో 881 రేటింగ్ పాయింట్లు వున్నాయి. ఇక ఇప్పటివరకు భారత్ నుంచి స్పిన్ బౌలర్లు బిషన్ సింగ్ బేడీ, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ ఈ ఘనత సాధించగా ఇప్పుడు పేస్ బౌలర్ రూపంలో జస్ ప్రీత్ బుమ్రా తొలిసారి అగ్రస్థానానికి ఎగబాకడం ఎంతో ప్రశంసనీయమైన విషయం. అదే మాదిరి భారత క్రికెట్ పేస్ దళానికి ఓతురుపు ముక్కలా వ్యవహరిస్తున్న బుమ్రా ఇప్పటివరకు భారత క్రికెట్ జట్టు సాధించిన పలు విజయాలలో తన వంతు పాత్రను చాలా అద్భుతంగా పోషించాడు అనే మాట సత్య దూరం కాదు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 34 టెస్టులు ఆడిన బుమ్రా 155 వికెట్లు తీసుకున్నాడు. అయితే తాజా టాప్ ర్యాంక్ లో బుమ్రా మరో అరుదైన రికార్డు కూడా నెలకొల్పాడు. అదేమంటే భారత క్రికెట్ చరిత్ర లో మూడు ఫార్మాట్ లలో ( టెస్టు, వన్డే, టి 20 ల్లో ) ప్రపంచ నంబర్ వన్ గా నిలిచిన తొలి బౌలర్ గా ఓ పెను సంచలనాన్ని సృష్టించాడు.2017 నవంబర్ 4 న తొలిసారి టి 20 ఫార్మాట్ లో,2018 ఫిబ్రవరి 4 న తొలిసారి వన్డే ఫార్మాట్ లో ప్రపంచ నంబర్ వన్ ర్యాంకు ను అందుకున్నాడు. ప్రస్తుతం జస్ ప్రీత్ బుమ్రా ప్రతిభను ఒక్కసారి విశ్లేషించవలసి వస్తే వన్డే ల్లో ఆరో ర్యాంకులో, టి 20 ల్లో పదో ర్యాంకులో ఉండటం ఎంతైనా యావత్ భారత క్రికెట్ మరియు కోట్లాది మంది భారత క్రికెట్ జట్టు అభిమానులు ఎంతో గర్వపడాల్సిన విషయం.

ఏదిఏమైన రోజు తన దైనప్పుడు జస్ ప్రీత్ బుమ్రా తన వాడి వేడియైన, లైన్ అండ్ లెంగ్త్ తో కూడిన పేస్ బౌలింగ్ ను ఎదుర్కోవడం ఎంతటి అగ్రశేణి జట్టు బ్యాట్స్ మ్యాన్ లకైనా కత్తి మీద సామే. ఎందుకంటే యార్కర్ లతో కూడిన తనకే సాధ్యమైన వైవిధ్యమైన బౌలింగ్ తో ప్రత్యర్థి జట్టు బ్యాట్స్ మ్యాన్ల భరతం పట్టడంలో ఒక గొప్ప సిద్ధహస్తుడు బుమ్రా అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏమైనా భారత క్రికెట్ జట్టుకు ఇప్పుడు జస్ ప్రీత్ బుమ్రా రూపంలో ఓ కోహినూర్ వజ్రం వంటి మ్యాచ్ విన్నింగ్ ఆటగాడు లభించడం ఒక గొప్ప వరం అనడంలో ఎలాంటి అవాస్తవానికి తావు లేదు. ఇలాగే ముమ్ముందు కూడా భారత క్రికెట్ జట్టు ప్రదాన పేస్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా తన జైత్రయాత్ర ను ఇలాగే కొనసాగించాలని, ప్రత్యర్థి జట్టు బ్యాట్స్ మ్యాన్లకు ఓ సింహ స్వప్నంగా మరింతగా నిలిచి భారత క్రికెట్ జట్టుకు అన్ని ఫార్మాట్ లలో మరెన్నో అఖండ, గొప్ప విజయాలు సాధించి పెట్టాలని ఆశేష భారత క్రికెట్ ప్రేమికులం అయిన మనమందరం మనసా, వాచ, కర్మణ కోరుకుందాం. హ్యాట్సాఫ్ టూ జస్ ప్రీత్ బుమ్రా!జయ జయహెూ టీం ఇండియా!

బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660

సూర్య
హైదరాబాద్
శనివారం
10 ఫిబ్రవరి 2024



# తుది ఓటర్ల జాబితా విడుదల

## తెలంగాణలో మొత్తం ఓటర్లు 3.30 కోట్ల మంది

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్ర ఎన్నికల సంఘం తెలంగాణ లోని ఓటర్ల వివరాలను తెలియజేస్తూ తుది జాబితా విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. లింగ నిష్పత్తిలో మెరుగుదల చూపిస్తూ ప్రత్యేక సవరణ తర్వాత ఓటర్ల వివరాలను తెలియజేస్తూ తుది జాబితా విడుదల చేసింది. ఈ తుది ఓటర్ల జాబితాను చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్ గురువారం విడుదల చేశారు. తుది ఓటర్ల జాబితా ప్రకారం తెలంగాణలో మొత్తం 3,30,37,113 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1,64,47,132 మంది పురుషులు, 1,65,87,244 మంది మహిళలు, 2,737 మంది థర్డ్ జెండర్ ఉన్నారు. 15,378 సర్వీస్ ఎలక్టర్లు, 3,399 ఓవర్సీస్ ఓటర్లు ఉన్నారు. లింగ నిష్పత్తి జనవరి 6న 1,000 నుండి తుది జాబితాలలో 1009కి మెరుగుపడిందనీ, 18 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారిలో లింగ నిష్పత్తి 754 నుంచి 791కి చేరిందనీ తెలిపారు. 80 ఏళ్లు పైబడిన ఓటర్లు 4,54,230 మంది, వికలాంగులు 5,28,405 మంది ఉన్నరని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన యువతీయువకులు కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని సీఈవో వికాస్ రాజ్ సూచించారు. తుది జాబితా ప్రచురించబడినప్పటికీ, ఓటర్ల జాబితాను నిరంతరం నవీకరణ చేయబడుతుందన్నారు. ఈ మేరకు ఏప్రిల్ 1, 2024, జూలై 1, 2024, అక్టోబర్ 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వ్యక్తులతో సహా జాబితాలో లేని అర్హులైన వ్యక్తులందరూ చేర్చడానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 22లోపు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించారు. ఫిబ్రవరి 3 వరకు డ్రాఫ్ట్ రోల్లో 7,19,104 చేర్పులు, 5,26,867 తొలగింపులు, 4,21,521 సవరణలు జరిగినట్టు ఎన్నిక సంఘం తెలిపింది. పోలింగ్ స్టేషన్ వంటి వారి నమోదు వివరాలను తనిఖీ చేసుకోవచ్చని తెలిపారు. వివరాలలో ఏవైనా పొరపాట్లు ఉంటే, ఓటర్లు ఫారమ్ 8ని ఉపయోగించి ఆన్లైన్ లేదా వి హెచ్ ఏ లేదా బూత్ లెవల్ ఆఫీసర్ ద్వారా దిద్దుబాటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



# చిట్టి డ్రాగన్ను ఆహ్వానించండి



● ఎక్కువ పిల్లల్ని కనాలంటూ జంటలకు సింగపూర్ ప్రధాని పిలుపు
● కుటుంబ వ్యవస్థ వల్ల కలిగే ఆనందం, క్లిష్ట సమయాల్లో అందే మద్దతు అపూర్వం
● కొత్త జంటకు సింగపూర్ ప్రధానమంత్రి లీ సీన్ లూంగ్ సందేశం

సింగపూర్: పిల్లల్ని కనేలా యువ జంటలను ప్రోత్సహిస్తూ సింగపూర్ ప్రధానమంత్రి లీ సీన్ లూంగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చైనా నూతన సంవత్సరం సందర్భంగా.. ఆ దేశ మూలాలున్న ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ సందేశం ఇచ్చారు. ఫిబ్రవరి 10న చైనా కొత్త సంవత్సరం లోకి అడుగుపెట్టనుంది. రాశుల ప్రకారం ఇది వారికి డ్రాగన్ ఇయర్ . ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి వస్తుంది. చైనా మూలాలు ఉన్న కుటుంబాలు డ్రాగన్ నామ సంవత్సరంలో జన్మించిన పిల్లలను అదృష్టంగా భావిస్తుంటారు. దీనిని లీ సీన్ లూంగ్ తన సందేశంలో ప్రస్తావించారు. యువ జంటలు మీ కుటుంబంలోకి చిట్టి డ్రాగన్ను ఆహ్వానించడానికి ఇది మంచి సమయం. మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది. కుటుంబ వ్యవస్థ, తల్లిదండ్రుల ఆకాంక్షలకు తగ్గట్టుగా మా మద్దతును కొనసాగిస్తాం. అంతిమంగా సంతానం విషయంలో తమకున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని జంటలు నిర్ణయం తీసుకుంటాయి. మాతృత్వంతో అంతులేని ఆనందాన్ని పొందుతారని నేను నమ్ముతున్నాను అని లీ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కుటుంబ వ్యవస్థ మన సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైనది. కుటుంబాలు ఎలాంటి పరిస్థితుల్లో అయినా మనకు మద్దతుగా ఉంటాయి. వీటి ద్వారానే మన ఆకాంక్షలు, విలువలు ఒక తరం నుంచి మరొక తరానికి అందుతాయి. ఈ మొత్తంలో ముఖ్యమైన అంశం సంతానాన్ని కలిగి ఉండటం. పిల్లల్ని ఈ ప్రపంచంలోకి తీసుకురావడం, వారి ఎదుగుదలను చూడటం కంటే మించిన ఆనందం తల్లిదండ్రులకు ఇంకేమీ ఉండదు. నా మాదిరిగా తాతలు ఆ సంతోషంలో భాగమవుతారు. పిల్లల్ని పెంచడంలో మేం తల్లిదండ్రులకు సహకారం అందిస్తుంటాం అని లీ తన అనుభవాలను వెల్లడించారు. సింగపూర్ ప్రజలు చైనా సంప్రదాయాలను ఎక్కువగా విశ్వసిస్తుంటారు. ఈ వారాంతంలో వారు చైనా న్యూఇయర్ వేడుకలు చేసుకుంటారు. ఇదిలా ఉంటే.. సింగపూర్లో జననాల రేటు భారీగా పడిపోతోంది. 2022లో రికార్డు స్థాయిలో 1.05 అత్యల్పానికి చేరింది. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు తగ్గిపోతోందని, మరీ ముఖ్యంగా అభివృద్ధి చెందిన సింగపూర్ వంటి దేశాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందని లీ పేర్కొన్నారు.

# ఎంపీలతో కలిసి పార్లమెంట్ క్యాంటీన్లో మోదీ లంచ్

దిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థపై కేంద్రం విడుదల చేసిన శ్వేతపత్రంపై పార్లమెంట్లో శుక్రవారం చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం నెలకొంది. ఈ క్రమంలోనే పార్లమెంట్ ప్రాంగణంలో ఓ అనూహ్య దృశ్యం కన్పించింది. పార్టీలకు అతీతంగా కొంతమంది ఎంపీలతో కలిసి ప్రధాని మోదీ పార్లమెంట్ క్యాంటీన్ లో భోజనం చేసి అందర్నీ ఆశ్చర్యపర్చారు.

భాజపాతో సహా పలు పార్టీలకు చెందిన ఎనిమిది మంది ఎంపీలను ప్రధాని నేడు లంచ్కు ఆహ్వానించారు. దీనిగురించి మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఎంపీలకు ప్రధాని నుంచి ఫోన్ వచ్చింది. పదండి.. ఈ రోజు మీకో పన్మిష్మెంట్ ఇస్తాను అని మోదీ వారితో సరదాగా అన్నట్లు సమాచారం. అనంతరం ఎంపీలతో కలిసి ప్రధాని పార్లమెంట్ క్యాంటీన్కు వెళ్లారు. భాజపా ఎంపీలు హీనాగవిత్, ఎల్.మురుగన్, టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు, బీఎస్పీ ఎంపీ రితేశ్ పాండే తదితరులు ప్రధానితో కలిసి భోజనం చేశారు. దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగిన ఈ లంచ్లో ప్రధాని మోదీ పలు విషయాలపై ముచ్చటించినట్లు తెలుస్తోంది. విదేశీ పర్యటనల విశేషాలు, వ్యక్తిగత విషయాలను ఆయన పంచుకున్నట్లు సమాచారం. తనతో పాటు ఆ ఎంపీల భోజనానికి అయిన ఖర్చును ప్రధానే చెల్లించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి.



# ఉత్తరాఖండ్లో పేట్రేగిన హింస



● మదర్సా కూల్చివేతతో ఉద్రిక్త వాతావరణం ● అధికారులు, పోలీసులపై అల్లరి మూకల దాడి
● 5గురు మృతి.. 250 మందికి పైగా గాయాలు

హల్ద్వానీ : ఉత్తరాఖండ్లోని హల్ద్వానీలో మదర్సా కూల్చివేతతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ దారుణ ఘటనలో ఐదుగురు చనిపోగా.. మరో 250 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన మదర్సాను కూల్చివేసేందుకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మదర్సాను కూల్చివేసేందుకు అధికారులు, పోలీసులు యత్నించినప్పుడు.. మూక దాడి జరిగింది. దీంతో అక్కడ భారీగా హింస చెలరేగింది. ఈ ఘర్షణలో 50 మందికి పైగా పోలీసులు, మున్సిపల్ అధికారులు సహా సిబ్బంది గాయపడ్డారు. జర్నలిస్టులకు కూడా గాయాలయ్యాయని సమాచారం. రాళ్లు విసిరిన వారిపైకి పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీస్ స్టేషన్ బయట ఉన్న వాహనాలకు నిప్పంటించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి వెంటనే స్పందించారు. కోర్టు ఆదేశాలతోనే కూల్చివేతకు అధికారులు వెళ్లారని స్పష్టంచేశారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్ మాత్రమే పోలీసులతో ఘర్షణపడ్డారని.. హింసకు అదే కారణమని ఆయన అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు, కేంద్ర బలగాలను మోహరిస్తున్నారని.. శాంతిభద్రతలు కాపాడాలని ప్రజలను కోరారు. మదర్సా, నమాజ్ సైట్లను ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించారని మునిసిపల్ కమిషనర్ పంకజ్ ఉపాధ్యాయ్ పేర్కొన్నారు. గతంలో మదర్సా సమీపంలో ఉన్న మూడు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఉన్నత అధికారులతో సీఎం పుష్కర్ సింగ్ ధామి సమీక్ష నిర్వహించారు. హింసను నియంత్రించేందుకు జిల్లా మేజిస్ట్రేట్ కర్ఫ్యూ ఆదేశాలు జారీ చేశారు. కర్ఫ్యూ విధించడంతో నగరంలోని దుకాణాలు, పాఠశాలలు మూసివేశారు. మదర్సా పరిసర ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు కూడా నిలిచిపోయాయి. మరోవైపు గాయపడినవారికి సోబన్ సింగ్ జీనా హాస్పిటల్లో వైద్యం అందిస్తున్నారు. చాలా మందికి తల, ముఖానికే గాయాలైనట్లు డాక్టర్లు తెలిపారు. మదర్సా కూల్చివేతను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఉత్తరాఖండ్ హైకోర్టు విచారణ జరిపింది. కానీ, కోర్టు స్టే విధించడానికి నిరాకరించడంతో కూల్చివేత కొనసాగింది. ఈ కేసుపై ఫిబ్రవరి 14న మరోసారి హైకోర్టులో విచారణ జరగనుందని తెలిపారు.

# నవ శకానికి నాంది పలుకుదాం




● పార్టీలకతీతంగా ప్రగతి పథం ● ఏపీకి నీళ్లు పోతుంటే ఆపని సన్నాసులు వాళ్లు
● రైతు బిడ్డను సీఎంగా ఉంటే జీర్ణించుకోలేకపోతున్నారు ● రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని, సమగ్ర తెలంగాణ అభివృద్ధికి పునరంకితం అవుదామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కృష్ణా జలాలు తెలంగాణకు దక్కకుండా ఆంధ్రప్రదేశ్ తరలించేందుకు గత ప్రభుత్వమే సహకరించిందని బీఆర్ఎస్ పాలకులపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో 299 సరిపోతాయని సంతకం పెట్టింది కేసీఆర్ అని చెప్పారు. బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు పార్లమెంటులో అడిగితే కేంద్రమంత్రి ఇదే విషయాన్ని చెప్పారని సీఎం రేవంత్ తెలిపారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే నల్గొండలో కాదు, ఢిల్లీలో ధర్నా చేయాలని, కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు ఆమరణ దీక్ష చేయాలన్నారు . కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కాళేశ్వరం అవినీతి బయటపడటంతో కేఆర్ఎంబీకి అప్పగించారంటూ తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. ఏపీ మంత్రి రోజా ఇంట్లో చేపల పులుసు తిని, రాయలసీమను రతనాల సీమ చేస్తామని కేసీఆర్ చెప్పారన్నారు. ఇప్పుడు రాయలసీమ జిల్లాలకు నీళ్లు ఎట్లా పోతున్నాయో వారే సమాధానం చెప్పాలన్నారు. కేఆర్బీఎం గురించి బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో బేసిన్లు, భేషజాలు లేవని కేసీఆర్ అన్నారని గుర్తుచేశారు. తుపాకులతో ఏపీ పోలీసులు వచ్చి నీళ్లు పట్టుకుపోతుంటే చేతగాని సన్నాసుల్లా చూశారని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. కేసీఆర్ సహకారం లేకుండానే ఏపీ పోలీసులు వచ్చారా? అని ప్రశ్నించారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడుతుంటే కాళ్లల్లో కట్టెలు పెడతారా? అని ధ్వజమెత్తారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా ఎస్ఎల్బీసీని పూర్తి చేయకపోవడం బీఆర్ఎస్ చేతకానితనమేనని అన్నారు. బీఆర్ఎస్ సర్కారు పాలమూరు, నల్గొండ జిల్లాలకు తీరని నష్టం చేసిందని రేవంత్ ధ్వజమెత్తారు. కృష్ణా నది నీళ్లను ఏపీకి కేటాయిస్తూ 2015లో కేసీఆర్ సంతకం పెట్టారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఒప్పుకుంటేనే ఏపీకి నీళ్లు వదిలారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులను సరైన విధంగా గౌరవిస్తున్నామన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సొంత ఊరును రెవెన్యూ విలేజ్గా తామే ప్రకటించామన్నారు. తెలంగాణ గాయకుడు గూడ అంజన్న చివరి కోరిక, కేసీఆర్ను చూడాలని చెప్పారని.. అయితే, ఆయనను కలిసేందుకు కేసీఆర్ వెళ్లలేదన్నారు. గద్దర్ వినతిపత్రం ఇద్దామనుకుంటే ప్రగతిభవన్లోనికి రానివ్వలేదన్నారు. తాము నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా మార్చామన్నారు. మీరు వద్దనుకున్న అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణను రాష్ట్ర గేయంగా ఆమోదించామన్నారు. రైతు కొడుకు సీఎంగా సభలో ఉంటే జీర్ణించుకోలేకపోతున్నారా? అని కేసీఆర్ను పరోక్షంగా ప్రశ్నించారు. తనను ఈ స్థానంలో చూసేందుకు ఇష్టంలేదు కావొచ్చన్నారు. అయితే, తాము మాత్రం అందరినీ కలుపుకుని పనిచేస్తామన్నారు.

## మోడీ కులంపై తప్పుడు ప్రచారం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రధాని మోదీ పార్లమెంట్ ఉభయ సభల్లో కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాలకు వ్యతిరేకం అనే విషయాన్ని తెలిపారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. రిజర్వేషన్లను నెహ్రూ అడ్డుకున్న విషయాన్ని బట్టబయలు చేశారన్నారు. ఎస్టీ, ఎస్సీ, బిసి రిజర్వేషన్లను నెహ్రూ వ్యతిరేకించారన్నారు. దీనిని కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోయిందని.. అందుకే మోదీ కులంపై ఇవుడు మాట్లాడుతున్నారని లక్ష్మణ్ దుయ్యబట్టారు. మోదీ కులంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుడు, అసంబద్ధ వాఖ్యలు చేస్తున్నారన్నారు. మోదీ ముఖ్యమంత్రి అయ్యాక ఓబీసీలో ఆయన కులం చేరిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారని లక్ష్మణ్ అన్నారు. మోదీతో పాటు ఓబీసీ సమాజానికి రాహుల్ క్షమాపణ చెప్పాలన్నారు. బీజేపీ కుల గణను ఎక్కడా అడ్డుకోలేదని.. అడ్డుపడలేదని లక్ష్మణ్ వివరించారు.

## మహిళలు ఉచితంగా బస్సుల్లో తిరిగితే మీకేంటి సమస్య?



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహిళలు బస్సుల్లో ఉచితంగా తిరిగితే ప్రతిపక్ష సభ్యులకేంటి సమస్య? అని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష సభ్యులను ప్రశ్నించారు. భావోద్వేగాలను రెచ్చగొట్టడమే బీఆర్ఎస్ నైజమని మండిపడ్డారు. ఉచిత బస్సు టికెట్ల కోసం తమ ప్రభుత్వం రూ.530 కోట్లను ఇచ్చిందని ఆయన వెల్లడించారు. గత పదేళ్లలో ఆటోడ్రైవర్లకు నెలకు రూ.1000 సాయమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మంత్రి సీతక్క ప్రశ్నించారు.

# సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః శాసన మండలి సభ్యులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేస్తూ.. కౌన్సిల్ పోడియం దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలి సభ్యులను అవమాన పరిచారని, వెంటనే ఆయన క్షమాపణలు చెప్పాలన్నారు. సభ గౌరవ మర్యాదలను కాపాడాల్సిన సీఎం ఇలాంటివి మాట్లాడకూడదన్నారు. సభ్యులు పోడియంను చుట్టిముట్టి అందోళన చేయండంతో మండలి ఛైర్మన్ సభను 10 నిమిషాల పాటు వాయిదా వేశారు. సీఎంపై వచ్చిన ఫిర్యాదును అసెంబ్లీ సెక్రటరీకి పంపినట్లు కౌన్సిల్ ఛైర్మన్ చెప్పారు. కాగా శాసనసభ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుపై శాసనమండలిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాయిదా తీర్మానం ఇచ్చారు. విగ్రహం ఏర్పాటు ఆవశ్యకతపై సభలో చర్చించాలని ఆమె కోరారు. కాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నల్ల కండువాలను వేసుకొని శాసన మండలికి వచ్చారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. నల్ల కండువాలు వేసుకొని రావద్దని పోలీసులు సూచించారు. నిరసన తెలపడం తమ హక్కని, కావాలంటే సస్పెండ్ చేసుకోవాలంటూ ఎమ్మెల్సీలు భాను ప్రసాద్, శోభన్ రెడ్డి, తాతా మధు, మహమూద్ అలీ తదితరులు సభలోకి వెళ్లిపోయారు.

## మహాలక్ష్మి పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి. గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా... రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎదురుదాడి చేస్తున్నారు. గవర్నర్ ప్రసంగంలో అరచేతిలో వైకుంఠాన్ని చూపించారని బీఆర్ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గవర్నర్ తమిళిసైతో 30 మోసాలు, 60 అబద్ధాలు చెప్పించారని విమర్శించారు. ప్రజాభవన్ కు వచ్చే ప్రజల ఫిర్యాదులను తీసుకోవడానికి అక్కడ ఎవరూ ఉండటం లేదని చెప్పారు. ఈ రెండు నెలల కాలంలో ఏ ఒక్క వ్యక్తి సమస్యనైనా పరిష్కరించారా? అని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షలు ఇస్తామని చెప్పారని... ఆ మొత్తం ఇస్తున్నారా? అని అడిగారు. కాంగ్రెస్ పార్టీ 13 హామీలను ఇచ్చిందని... ఇప్పటి వరకు రెండు హామీలను అమలు చేశామని చెప్పుకుంటున్నారని రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. సరిపడా ఆర్టీసీ బస్సులు లేక మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మహాలక్ష్మి పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ బాబు కల్పించుకుంటూ... ప్రభుత్వం కుదురు కోవడానికి కొంత సమయం కూడా ఇవ్వరా? అని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ మంచి సలహాలను ఇస్తే స్వీకరిస్తామని చెప్పారు.

# పీవీకి భారతరత్న దక్కడం గర్వించదగ్గ విషయం



తెలంగాణ బ్యూరోప్రతినిధి : పీవీకి భారత రత్న దక్కటంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. తెలుగుజాతి కీర్తి ప్రతిష్ఠలను ఆకాశమంత ఎత్తున ఎగరేసిన మన తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని, ఆర్థిక మేధావి, బహుభాషా కోవిదుడు పీవీ నర్సింహారావుకి భారతరత్న దక్కడం గర్వించదగ్గ విషయం. తెలంగాణ బిడ్డలుగా మనందరి గుండెల్లో ఆనందం ఉప్పొంగే క్షణం. మాజీ ప్రధాని చరణ్ సింగ్, ఎల్ కె అద్వానీ, కర్పూరీ ఠాకూర్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ గార్లకు భారతరత్న రావడం సంతోషకరం. అని ఆయన ఎక్స్ అకౌంట్ ద్వారా హర్షం వ్యక్తం చేశారు. తెలుగుజాతి కీర్తి ప్రతిష్ఠలను ఆకాశమంత ఎత్తున ఎగరేసిన మన తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని, ఆర్థిక మేధావి, బహుభాషా కోవిదుడు పీవీ నర్సింహారావు గారికి భారతరత్న దక్కడం గర్వించదగ్గ విషయం. తెలంగాణ బిడ్డలుగా మనందరి గుండెల్లో ఆనందం ఉప్పొంగే క్షణం.

# తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ బిడ్డ, భారత మాజీ ప్రధాని పివి నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న దక్కడం పట్ల బిఆర్ఎస్ అధినేత కె చంద్రశేఖర్ రావు గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా కేసీఆర్ పేర్కొన్నారు. పీవీకి భారత రత్న ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ చేసిన డిమాండ్ ను గౌరవించి పీవీ నరసింహారావుకు భారత రత్న ఇవ్వడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు. దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావును భారతరత్నతో సత్కరించడం సంతోషకరం.

# మోడీకి ధన్యవాదాలు : ఎమ్మెల్యే కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి : ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్రమోదీకి ధన్యవాదాలు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన పీవీఎన్ఆర్ శత జయంతి ఉత్సవాల నుంచి ఈ గౌరవం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాంఅని ట్విటర్లో పేర్కొన్నారు. తెలంగాణ గడ్డ మీద పుట్టిన తొలి తెలుగు ప్రధాని మన పీవీ నరసింహారావుకి భారత రత్న ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. పీవీకి భారత రత్న ఇవ్వడంతో భారత రత్న విలువ మరింత పెరిగింది. 1991 నుంచి 1992 భారత దేశ పరిస్థితి ఏ రకంగా ఉండేదో అందరూ ఆలోచించాలి. ప్రజల క్షేమంమే తన జీవితం అని పీవీ గారు అనుకున్నారు. కొంచం లేట్ అయిన పీవీకి భారత రత్న ఇవ్వడం చాలా సంతోషం. అయిన కుటుంబ సభ్యులుగా అందరం ఆనంద పడుతున్నాం. పీవీ శత జయంతి ఉత్సవాలు కేసీఆర్ ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా బీజేపీ పీవీ గారిని గుర్తించి భారత రత్న ఇవ్వడం ప్రధానీ మోదీ సంస్కారంకు నిదర్శనం. రాజకీయాలు పక్కన పెట్టి ప్రతి ఒక్కరూ ఈ నిర్ణయాన్ని స్వాగతించాలి అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

# పీవీకి భారతరత్న దక్కటం దేశప్రజలందరికీ గర్వకారణం



తెలంగాణ బ్యూరోప్రతినిధి : కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, వారి కుటుంబ సభ్యులు ఏనాడూ పీవీ గారిని గౌరవించలేదు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు పీవీ పట్ల కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారు. పీవీ తుదిశ్వాస విడిచాక కూడా పార్టీ కార్యాలయంలోకి పార్థివదేహాన్ని రానివ్వలేదు. కాంగ్రెస్ పార్టీ పీవీ గారిని దారుణంగా అవమానించింది. ఢిల్లీలో పీవీ స్మృతి కేంద్రాన్ని కాంగ్రెస్ ఏర్పాటుచేయలేదు. చివరకు పీవీ అంతిమ సంస్కారంలోనూ ఆటంకాలు కల్పించారు. యూపీఏ పదేళ్ల హయాంలో ఏనాడూ.. పీవీ దేశానికి చేసిన సేవలను గుర్తుచేయలేదు. దేశానికి పీవీ చేసిన సేవలను బీజేపీ పార్టీ నేతృత్వంలోని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తించి.. దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో వారిని గౌరవించడం గొప్ప విషయంఅని కిషన్రెడ్డి తెలిపారు.

# తెలుగు పీవీకి భారతరత్న భేష్



తెలంగాణ బ్యూరోప్రతినిధి : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉత్సవాలు నిర్వహించాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిస్తున్నా. మాజీ ప్రధాని చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కు కూడా భారతరత్న పురస్కారం ప్రకటించడం సముచిత నిర్ణయంఅని బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు.

# పీవీకి భారత రత్న ప్రకటించిన కేంద్రానికి ధన్యవాదాలు




తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ బిడ్డ పివి కి భారత రత్న అవార్డు దక్కడం తెలుగు వారందరికీ గర్వ కారణం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పీవీకి భారత రత్న ఇవ్వాలని పలు మార్లు కేంద్రాన్ని కోరారు. పీవీకి భారత రత్న ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. తెలంగాణ ఠీవి మన పీవీ అని కేసిఆర్ సగర్వంగా అన్ని వేదికల మీద చెప్పారు. పీవీ కూతురు వాణి దేవికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి వారి కుటుంబానికి సమున్నత గౌరవాన్ని ఇచ్చారు. ట్యాంక్ బండ్ మీద పీవీ విగ్రహం, నెక్లెస్ రోడ్కు పీవీ మార్గ్గా నామకరణం, అసెంబ్లీలో చిత్ర పటం పెట్టిన ఘనత కేసీఆర్దేఅని ప్రశాంత్రెడ్డి తెలిపారు.

# భారతరత్న ఇవ్వటం సంతోషంగా ఉంది

## పీవీ కుమార్తె.. ఎమ్మెల్సీ సురభీ వాణి దేవి

తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలుగు ప్రజలకు ప్రత్యేకించి తెలంగాణకు దక్కిన గౌరవమిది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డకు అత్యున్నత పురస్కారం లభించడం ఆ జిల్లావాసిగా నేను నగర్వపడుతున్నా. దేశం కోసం ఎంతో సేవ చేసిన పీవీ నర్సింహారావును కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరించింది. పీవీని కేవలం రాజకీయ లబ్దికే వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్ది. రాజకీయాలకు అతీతంగా దేశానికి పీవీ చేసిన సేవలను గుర్తించి దేశ అత్యున్నత పురస్కారం అందించిన మోదీ ప్రభుత్వానికి ధన్యవాదములు.

# ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు : వచ్చే బడ్జెట్లో అమలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పించడంతో ఆటో డ్రైవర్లు నష్టపోతున్నారంటూ విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ వేదికగా కీలక ప్రకటన చేశారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వుందని భరోసా ఇచ్చారు. ఏడాదికి రూ. 12 వేలు అందజేస్తామని, వచ్చే బడ్జెట్లో ఈ హామీని కచ్చితంగా అమలు చేస్తామని ప్రకటించారు. ఈ మాటకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. చిన్నచిన్న సమస్యలు ఉత్పన్నమవుతాయని మేనిఫెస్టోలో ఆటో కార్మికులకు కాంగ్రెస్ అభయమిచ్చిందని ప్రస్తావించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీధర్ బాబు ఈ సమాధానమిచ్చారు. తెలంగాణ అభివృద్ధిపై సలహాలు సూచనలు ఇస్తే స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీధర్ బాబు చెప్పారు. ప్రతిపక్ష సభ్యులు రాజకీయాలు వదిలి రాష్ట్ర ప్రగతిపై మాట్లాడాలని అన్నారు. అభివృద్ధి నిత్యం కొనసాగుతుందని, రాష్ట్ర ఆర్థిక ప్రగతి విషయంలో ఎలాంటి భేషజాలు లేవని వ్యాఖ్యానించారు. ఒకరిద్దరికే అవకాశం ఇవ్వొద్దని రాహుల్ గాంధీ చెప్పారని, అందరికీ అవకాశం ఇవ్వాలనేదే తమ ప్రభుత్వ ఉద్దేశమని, పెట్టుబడుదారులను రాష్ట్రానికి స్వాగతిస్తామని తెలిపారు.



# మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి పరామర్శ

ఎన్టీఆర్ జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : దివంగత మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ, టీడీపీ నేత జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు సోదరుడు దేవినేని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి నివాళులర్పించారు. శుక్రవారం కంచికచర్ల లోని వారి స్వగృహానికి విచ్చేసిన నారా భువనేశ్వరి చంద్రశేఖర్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. చంద్రశేఖర్ సతీమణి పల్లవి, కుమారుడు సూర్య ప్రదీత్, కుమార్తె సిరిచందన లను ఓదార్చారు. దేవినేని ఉమా తల్లి సీతమ్మ ని ఉమా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, కేశినేని ఫౌండేషన్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, మైలవరం నందిగామ నియోజకవర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఏపీకి మోడీ తీరని అన్యాయం

- విభజన చట్టంలో హామీలు అమలు కావాలని శక్తికి మించి పోరాడా
- ఇసుక రవాణా, మద్యంలో వచ్చే ఆర్థిక వనరులు ముఖ్యమంత్రి జగన్‌తో పాటు బీజేపీకి వాటాలు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏపీకు తరతరాలుగా తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, కేవీపీ రామచంద్ర రావు అన్నారు. శుక్రవారం విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఏపీకు పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్నారని, ఆ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. విభజన చట్టంలో హామీలు అమలు కావాలని శక్తికి మించి తాను పోరాడానని తెలిపారు. నరేంద్ర మోడీ అమరావతికి పవిత్ర జలాలకు బదులు కలుషిత జలాలు తీసుకొచ్చినట్లుందని ఆరోపించారు. వైసీపీ ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఎవరూ ఏపీకి రాజధాని లేదని మోడీని ప్రశ్నించింది లేదని కేవీపీ రామచంద్ర రావు చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. ఇసుక రవాణా, మద్యంలో వచ్చే ఆర్థిక వనరులు ముఖ్యమంత్రి జగన్‌తో పాటు బీజేపీకు వాటాలు వెళ్తున్నాయని ఆరోపించారు. అన్ని రాష్ట్రాల్లో మంత్రులు, పెద్ద స్థాయి నేతలు అరెస్టవుతారని, కానీ ఈడీ, ఇన్ కంటాక్స్, నరేంద్ర మోడీ దృష్టిలో ఏపీ క్లీన్‌గా ఉందని అన్నారు. ఏపీలో మంత్రులు, అధికారులపై చర్యలకు మోడీ అంగీకరించరని దెప్పి పొడిచారు. నరేంద్ర మోడీ సహకారం లేకుండా ఏపీ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేయగలదా.? అని కేవీపీ రామచంద్ర రావు ప్రశ్నించారు. పొత్తులతో ఎన్నికలకు వెళ్లిన పార్టీల్లో నితీష్ కుమార్ తర్వాత ఆ రికార్డ్ చంద్రబాబుకే దక్కుతుందంటూ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరు సభకు వెళ్తుంటే రాహుల్ కాన్వాయ్పై చంద్రబాబు రాళ్లు, కోడిగుడ్లు విసిరించాడని, తిరుపతిలో అమిత్ షా పై రాళ్లేయించాడని కేవీపీ గుర్తు చేశారు. రాజకీయ చతురుడని చంద్రబాబు తనకి తానే అనుకుంటాడు. అపవిత్ర రాజకీయంలో చంద్రబాబు రికార్డు ఎవరూ బద్ధలు కొట్టలేరు. 2019లో చంద్రబాబు దేనికోసం పోరాడారు. ఏపీ భవన్లో ధర్మపోరాట దీక్ష ఏయే ప్రయోజనాలను ఆశించి చేశారు. ప్రత్యేకహోదా ఎందుకు వద్దన్నారు..ప్యాకేజీ ఎందుకు ముద్దన్నారు. స్వీట్లు పంచి.. పండుగ చేసుకుని ఏం సాధించారని కేవీపీ ప్రశ్నించారు. మోడీ కుటుంబ విషయాల గురించి ప్రస్తావించిన వ్యక్తి చంద్రబాబు. అందుకే చంద్రబాబుకు మోడీ కూడా అపాయింట్మెంట్ ఇవ్వలేదు. తాను కలవకుండా అమిత్ షా, నడ్డా వద్దకు పంపించారు. అభద్రతాభావం కలగగానే చంద్రబాబుకు జాతి ప్రయోజనాలు గుర్తొస్తాయి. ఢిల్లీకి ఎందుకెళ్లారో ఏపీ ప్రజలకు చంద్రబాబు సమాధానం చెప్పాలని కేవీపీ రామచంద్రరావు ప్రశ్నించారు.

# అసెంబ్లీ అంటే అంత చులకనా?

- కెసిఆర్ సభకు రాకపోవడం విడ్డూరం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజం



హైదరాబాద్ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ రాకపోవడం సభకు గౌరవం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ఆయన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. 80 వేల పుస్తకాలు చదివిన ఆయన అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. అయితే, ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలకే శాపనార్థాలు బెట్టడం బీఆర్ఎస్ నేతలకు సరికాదన్నారు. అసెంబ్లీలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అనేది ఒక భావోద్వేగమని అన్నారు. అందుకే టీఎస్ను టీజీగా మారుస్తున్నామన్నారు. ఉద్యమ సమయంలోనే అనేక మంది టీజీ అనే అక్షరాలను తమ వాహనాలకు ఉపయోగించారన్నారు. మరోవైపు, జయ జయహే తెలంగాణను రాష్ట్ర గేయంగా ఆమోదించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. కోట్లాది మంది మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని చెప్పారు. ఇలాంటి ప్రభుత్వ చర్యలను ప్రతిపక్ష పార్టీ అభినందించకపోగా విమర్శిస్తోందని రేవంత్ మండిపడ్డారు.

# ఏపీలో సంక్షేమ కార్యక్రమాలు భేష్



## ఎన్డిసి ఎయిర్ వైస్ మార్షల్ మనీష్ కుమార్

వెలగపూడి సచివాలయం, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లో పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్య క్రమాలు, పథకాలు అద్భుతమని ఢిల్లీ నేషనల్ డిఫెన్సు కళాశాల సీనియర్ డైరెక్టింగ్ స్టాఫ్ ఎయిర్ వైస్ మార్షల్ మనీష్ కుమార్ గుప్త పేర్కొన్నారు. ఢిల్లీలోని నేషనల్ డిఫెన్సు కళాశాలకు చెందిన సుమారు 20 మంది ప్రతినిధులతో కూడిన బృందం మనీష్ కుమార్ నేతృత్వంలో రాష్ట్రంలో పర్యటించింది. ఈపర్యటనలో భాగంగా శుక్రవారం వెలగపూడి రాష్ట్ర సచివా లయంలో కొంత మంది రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశమైంది. ఈ సందర్భంగా ఎయిర్ వైస్ మార్షల్ మనీష్ కుమార్ మాట్లా డుతూ నేషనల్ డిఫెన్సు కళాశాల ఫ్యాకల్టీ మరియు కోర్సు సభ్యులతో కలిసి రెండు రోజులుగా విశాఖపట్నం, అరకు తదితర ప్రాంతాల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య,మహిళా,రైతు సంక్షేమం పరంగా అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడం తోపాటు అక్కడి ప్రజలతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఎన్డిసి బృందం దేశంలో వివిధ రాష్ట్రాలు పర్యటించి ఆక్కడ ఆయా రాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వివిధ సంక్షేమ పథకాలు అమలులో మిగతా రాష్ట్రాల కంటే చాలా ముందంజలో ఉందని కొనియాడారు.

తమ పర్యటనకు తోడ్పా టును అందిస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి అన్ని విధాలా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు మనీష్ కుమార్ గుప్త చెప్పారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య,వైద్యం,మహిళా,రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందని వివ రించారు.అదే విధంగా ప్రాథమిక విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోందని తెలిపారు.ముఖ్యంగా విద్యా, వైద్య పరమైన మౌలిక సదుపాయాలను మెరుగు పర్చేందుకు పెద్దఎత్తున చర్యలు తీసు కుంటున్నట్టు ఎన్డిసి బృందానికి వివరించారు.

అంతేగాక పేద ప్రజల సంక్షేమానికి గతంలో పలు వినూత్న కార్యక్రమాలు, పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. అంతకు ముందు రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా విద్యాపరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇటీవల కాలంలో చేపట్టిన చర్యలు,ఆంగ్ల విద్యాబోధన, ఐబి జాయింట్ సర్టిఫికేషన్, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో (జిఇఆర్)వృద్ధికి తీసుకుంటున్న చర్యలు తది తర అంశాలపై ఎన్డిసి బృందానికి వివరించారు. ఏపీ ట్రాన్సుకో సియండి కెవిఎస్ చక్రధర బాబు రాష్ట్రంలో ఇంధన శాఖకు సంబంధించిన అంశాలపై వివరిస్తూ ప్రజలకు 24 గంటలూ యాక్ససబుల్ మరియు రిలయబుల్ విద్యుత్ సంఫరా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుం టోందని తెలిపారు. రాష్ట్రంలో వైద్య పరంగా చేపట్టిన అభివృద్ధి,సేవలను రాష్ట్ర సెకండరీ హెల్తు డైరెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎన్డిసి బృందానికి వివరిస్తూ రాష్ట్రంలో వైద్య పరమైన మౌలికి సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు.

ఈ సమావేశంలో నేషనల్ డిపెన్సు కళాశాల ఫ్యాకల్టీ మరియు కోర్సు సభ్యులు బ్రిగేడియర్లు బిఎస్ జస్రోషియా,ఎన్ఎం బెండిగెరి,ఆర్ఎస్ దాద్వాలే,అక్షయ్ శర్మ, ఆర్.గులాటి,బ్రిగేడియర్ జనరల్ లు ఎండిఎస్ రెహమాన్,చర్చిల్ మూంగా, ఎయిర్ కమాడోర్ రత్నేష్ గుప్త,వినయ్ ప్రతాప్ సింగ్,డిఐజి ప్రతీక్ థపిలియాల్, కల్నల్ లు జాన్సన్ హెచ్.మెటెనే, మొహమ్మద్ సలాహి ఎఫ్ అల్దూసరి, సైమన్ మహేంగే అనాంజే,కెప్టెన్ కాసే స్కల్లీ ఓ షేయా ,నవనీత్ మనోహర్,రవీంద్ర కె,డి.శ్రీనివాసరావు,పి.చిన్న ముక్కంటి, ఎం.రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఇవిఎం. మేనేజ్‌మెంట్ సిస్టంపై నోడల్ అధికారులకు శిక్షణ

- హైద్రాబాద్‌కు చెందిన ఇ.సి.ఐ.ఎల్. అధికారుల బృందంచే శిక్షణా కార్యక్రమం నిర్వహణ
- రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఇ.వి.ఎం. నోడల్ అధికారులు, సాంకేతిక సహాయకులు హాజరు
- బీహార్, గోవా రాష్ట్రాలతో పాటు లడక్, లక్షద్వీప్, పుదుచ్చేరి, చండీఘర్ కేంద్రపాలిత ప్రాంతాల అధికారులు ఆన్ లైన్ ద్వారా హాజరు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఇవీఎం ల నోడల్ అధికారులకు, సాంకేతిక సహాయకులకు రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. బీహార్, గోవా రాష్ట్రాలతో పాటు లడక్, లక్షద్వీప్, పుదుచ్చేరి, చండీఘర్ కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన నోడల్ అధికారులు, సాంకేతిక సహాయకులు ఆన్ లైన్ ద్వారా ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు సి.ఇ.ఓ. ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్, హైద్రాబాదుకు చెందిన ఇ.సి.ఐ.ఎల్. అధికారుల బృందం పాల్గొని ఇ.వి.ఎం.ల నిర్వహణపై నోడల్ అధికారులకు, సాంకేతిక సహాయకులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ఇ.వి.ఎం.ల నిర్వహణలో ఎటు వంటి సాధారణ, సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా వాటిని తక్షణమే ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశాలను ఈ శిక్షణా కార్యక్రమంలో వివరించారు.

ఎన్నికలకు ముందు, తదుపరి ఇ.వి.ఎం.లను ఏ విదంగా భద్రపర్చాలి, ఎన్నికల సమయంలో వాటిని ఏ విధంగా తరలించాలి, ఇ.వి.ఎం.ల మొదటి స్థాయి తనిఖీ, కమిషనింగ్ తోపాటు మొదటి, రెండవ రాండమైజేషన్ ఏ విధంగా చేయాలి, పనిచేయని ఇ.వి.ఎం.లను ఏ విధంగా మరమ్మత్తు చేయాలి, ఎన్నికల రోజు, ఓట్ల లెక్కింపు రోజు వాటిని ఏ విధంగా వినియోగించాలి అనే పలు అంశాలపై శిక్షణ నివ్వడం జరిగింది. హైద్రాబాదు ఇ.సి.ఐ.ఎల్. కు చెందిన సీనియర్ డి.జి.ఎం. ఎ.పి.రాజు, టెక్నికల్ మేనేజర్ ఎం.శంకర్, ఇంజనీరు సి.జి.ఆధిత్య తదితరులతో పాటు రాష్ట్ర ప్రదాన ఎన్నికల అధికారి కార్యాలయ అధికారులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రధానికి రాహుల్ క్షమాపణ చెప్పాలి

## మోడీపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ దిష్టిబొమ్మ దహనం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద నిన్న జోడో న్యాయ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఖండిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల ఆనంద్ గౌడ్ గారు, ఓబీసీ నాయకులతో కలిసి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశ విదేశాలలో నరేంద్ర మోడీ భారతదేశాన్ని అగ్రస్థానానికి తీసుకెళ్తున్న విషయాన్ని ప్రపంచ దేశాలే గుర్తిస్తున్నప్పుడు తరుణంలో దేశంలో స్వతంత్రం వచ్చిన తర్వాత దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల ఎప్పుడు నిర్లక్ష్య వైఖరినే ప్రదర్శించింది కానీ నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రి అయిన తర్వాత రాజకీయంగా గాని బడుగు బలహీన వర్గాల సంక్షేమం గురించి గానీ ఈ దేశ చరిత్రలో మోడీ చేసిన సంక్షేమ అభివృద్ధి పనులు ఏ పార్టీ గాని ఏ ప్రధానమంత్రి గాని చేసిన చరిత్ర లేదు అలాంటి మోడీ గారిని మీరు బిసి కాదు బిసి అని దేశాన్ని మోసం చేశాడని రాహుల్ గాంధీ అనడం తెలిసి తెలియని జ్ఞానంతో నరేంద్ర మోడీని విమర్శిస్తేనే నన్ను ఈ దేశంలో గుర్తిస్తారని ఒకే ఒక కారణంతో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి వెంటనే క్షమాపణ చెప్పాలి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ముఖ్య నాయకులు సంజయ్ ఘనటే, పిట్టల చంద్రశేఖర్, శరద్ సింఘ్ ఠాకూర్, రవికుమార్ శంకరోళ్ల , వెంకట్ జన్ను తదితరులు పాల్గొనటం జరిగింది.

# టెస్లా కంపెనీకి ప్రత్యేక రాయితీలు లేవు

**రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ కృష్ణ పాల్ గుర్జర్ జవాబు**

న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లాకు ప్రత్యేకంగా ఎలాంటి రాయితీలను కల్పించడం లేదని భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ కృష్ణ పాల్ గుర్జర్ స్పష్టం చేశారు. భారత్లో ఎలక్ట్రిక్ కార్ల తయారీ పరిశ్రమ నెలకొల్పేందుకు రాయితీలతో కూడిన ప్రత్యేక విధానం ఏదీ ప్రభుత్వం రూపొందించలేదని కూడా ఆయన పేర్కొన్నారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సిపి సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం వెల్లడించారు. దేశంలో ఎలక్ట్రిక్ కార్లతోపాటు అత్యాధునిక ఆటోమోటివ్ టెక్నాలజీతో కూడిన ఉత్పాదనల కోసం ప్రభుత్వం ఉత్పత్తితో ముడిపడిన రెండు ప్రోత్సాహక పథకాలను రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఏఏటితోపాటు దేశంలో అడ్వాన్స్ కెమిస్ట్రీ సెల్ బ్యాటరీల ఉత్పాదనను కూడా పిఎల్ఐ స్కీమ్లో చేర్చినట్లు చెప్పారు. నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ అడ్వాన్స్ కెమిస్ట్రీ సెల్స్ (ఏసిసి) బ్యాటరీ స్టోరేజి కార్యక్రమం కింద ఈ రంగంలో దేశీయంగా ఏసిసి బ్యాటరీలను ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యంతో 2021 మే 12న ప్రభుత్వం ఉత్పత్తితో ముడిపడ్డ ప్రోత్సాహక పథకాన్ని ప్రకటించింది. దీని కోసం 18 వేల 100 కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయించింది. దేశంలో 50 గిగావాట్ అవర్స్ (జిడబ్లుహెచ్) సామర్థ్యం వరకు ఏసిసి బ్యాటరీల ఉత్పత్తి సామర్థ్యాన్ని స్థాపించడం ఈ పథకం ఉద్దేశం అని మంత్రి పేర్కొన్నారు. ఇక ఆటోమొబైల్, అటో విడిభాగాల పరిశ్రమ కోసం 2021 సెప్టెంబర్ 15న ఉత్పత్తితో ముడిపడ్డ ప్రోత్సాహక పథకం (పిఎల్ఐ)ని ప్రభుత్వం ఆమోదించింది. దీని కోసం 25 వేల 938 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపు జరిగింది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలు, వాటి విడిభాగాలతో పాటు అత్యంత అధునాతన ఆటోమోటివ్ టెక్నాలజీ ఉత్పాదనలను ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యం. అయితే ఈ పిఎల్ఐ స్కీం కోసం కంపెనీల నుంచి దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు ముగిసిపోయిందని మంత్రి వెల్లడించారు. అడ్వాన్స్ కెమిస్ట్రీ సెల్స్ బ్యాటరీ స్టోరేజి కార్యక్రమం కిం ఈ ఏడాది జనవరి 24న ప్రకటించిన పిఎల్ఐ పథకానికి ఆసక్తిగల కంపెనీల నుంచి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ను ఆహ్వానించడం జరిగింది. దీనికి అమెరికాకు చెందిన టెస్లా కంపెనీ కూడా ఆర్ఎఫ్పి పంపించవచ్చని భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి పేర్కొన్నారు.

POST OFFER ADVERTISEMENT IN ACCORDANCE WITH REGULATION 18(12) OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

## SANGHI INDUSTRIES LIMITED

Registered Office: P.O. Sanghinagar, Hayatnagar Mandal, R R District, Telangana – 501 511
Tel: 08415-242240; Fax: 08415-242239; Website: www.sanghicement.com; CIN: L18209TG1985PLC005581

**OPEN OFFER FOR ACQUISITION OF UP TO 6,71,64,760 (SIX CRORE SEVENTY ONE LAKH SIXTY FOUR THOUSAND SEVEN HUNDRED AND SIXTY) FULLY PAID-UP EQUITY SHARES ("OFFER SHARES") OF SANGHI INDUSTRIES LIMITED ("TARGET COMPANY") OF FACE VALUE OF INR 10 (INDIAN RUPEES TEN) EACH, CONSTITUTING 26.00% (TWENTY SIX PERCENT) OF THE VOTING SHARE CAPITAL FROM THE PUBLIC SHAREHOLDERS OF THE TARGET COMPANY BY AMBUJA CEMENTS LIMITED ("ACQUIRER") ("OPEN OFFER" OR "OFFER")**

This post-offer advertisement ("**Post Offer Advertisement**") is being issued by SBI Capital Markets Limited, the Manager to the Offer ("**Manager to the Open Offer**"), for and on behalf of the Acquirer in connection with the Open Offer to the Public Shareholders of the Target Company, pursuant to and in compliance with Regulation 18(12) of the Securities And Exchange Board Of India (Substantial Acquisition Of Shares And Takeovers) Regulations, 2011 ("**SEBI (SAST) Regulations**"). The Detailed Public Statement dated August 09, 2023 was published on August 10, 2023 in all editions of Financial Express (English national daily), Jansatta (Hindi national daily), Hyderabad edition of Surya (Telugu daily, being the place of the registered office of the Target Company), and Mumbai edition of Navshakti (Marathi daily, being the regional language of the place where the equity shares are listed) by the Manager to the Open Offer on behalf of the Acquirer, in compliance with the SEBI (SAST) Regulations ("**Detailed Public Statement**" or "**DPS**").

This Post Offer Advertisement should be read in continuation of, and in conjunction with:

(a) the public announcement dated August 03, 2023 ("**PA**");
(b) the DPS;
(c) the corrigendum to the PA, DPS, and the draft letter of offer, dated December 05, 2023 which was published on December 06, 2023 in all the newspapers in which the DPS was published ("**Corrigendum**"), by the Manager to the Open Offer on behalf of the Acquirer;
(d) the letter of offer dated January 05, 2024, ("**LOF**");
(e) the pre-offer advertisement and second corrigendum to the DPS dated January 11, 2024 which was published on January 12, 2024 in all the newspapers in which the DPS was published by the Manager to the Open Offer on behalf of the Acquirer ("**Pre-Offer Advertisement**"); and
(f) the announcement of extension of the tendering period with respect to the Open Offer dated January 24, 2024 which was published on January 25, 2024 in all the newspapers in which the DPS was published by the Manager to the Open Offer on behalf of the Acquirer ("**Extension of Tendering Period Announcement**").

Capitalized terms used but not defined in this Post Offer Advertisement shall have the same meaning assigned to such terms in the LOF, unless otherwise defined.

The shareholders of the Target Company are requested to kindly note the following information related to the Open Offer:

| | | |
|---|---|---|
| 1. | Name of the Target Company | Sanghi Industries Limited |
| 2. | Name of the Acquirer and PAC | **Acquirer**: Ambuja Cements Limited<br>There are no persons acting in concert with the Acquirer for the purposes of the Open Offer. |
| 3. | Name of the Manager to the Open Offer | SBI Capital Markets Limited |
| 4. | Name of the Registrar to the Open Offer | Link Intime India Private Limited |
| 5. | Offer Details: | |
| | (a) Date of Opening of the Open Offer | January 15, 2024 (Monday) |
| | (b) Date of Closure of the Open Offer | January 30, 2024 (Tuesday) |
| 6. | Date of Payment of Consideration | February 07, 2024 (Wednesday) |

7. Details of the Acquisition

| Sr. No. | Particulars | Proposed in the LOF | | Actuals | |
|---|---|---|---|---|---|
| 7.1 | Revised Offer Price[1] | INR 121.90 | | INR 121.90 | |
| 7.2 | Aggregate number of shares tendered | 6,71,64,760[2] | | 2,04,81,161[3] | |
| 7.3 | Aggregate number of shares accepted | 6,71,64,760[2] | | 2,04,81,161[4] | |
| 7.4 | Size of the Open Offer (Number of shares multiplied by offer price per share) | INR 818,73,84,244[2] | | INR 249,66,53,525.90 | |
| | | Number | % of Voting Share Capital | Number | % of Voting Share Capital |
| 7.5 | Shareholding of the Acquirer before SPA/ PA | NIL | NIL | NIL | NIL |
| 7.6 | Shares acquired by way of SPA | Upto 14,65,78,491 | Upto 56.74% | 14,08,21,941[5] | 54.51%[5] |
| 7.7 | Shares acquired under the Open Offer | Upto 6,71,64,760[2] | 26.00%[2] | 2,04,81,161 | 7.93% |
| 7.8 | Shares acquired after Detailed Public Statement[5] | NIL | NIL | NIL | NIL |
| 7.9 | Post Open Offer shareholding of Acquirer | 21,33,99,501[2][6] | 82.61%[2][6] | 16,13,03,102 | 62.44% |
| 7.10 | Pre Open Offer shareholding of the Public | 7,04,61,371[7] | 27.28%[7] | 7,08,05,121 | 27.41% |
| | Post Open Offer shareholding of the Public | 32,96,611[2][6] | 1.28%[2][6] | 5,03,23,960 | 19.48% |

*Notes:*

*(1) In terms of Regulations 18(4) and 18(5) of the SEBI (SAST) Regulations, the Acquirer revised the Offer Price upwards from INR 114.22 (Indian Rupees One Hundred Fourteen and Twenty Two paise) per Equity Share to INR 121.90 (Indian Rupees One Hundred Twenty One and Ninety Paise only) per Equity Share. This was communicated vide the Corrigendum.*

*(2) Assuming full acceptance under the Open Offer.*

*(3) All 2,04,81,161 Equity Shares tendered in the Offer were in dematerialized form and no Equity Shares in physical form were tendered.*

*(4) All 2,04,81,161 Equity Shares tendered in the Offer were validly tendered and accepted.*

*(5) In accordance with Regulation 22(2) of the SEBI (SAST) Regulations, the Acquirer has acquired 14,08,21,941 Equity Shares, amounting to 54.51% of the Voting Share Capital of the Target Company at a price of INR 121.90 per Equity Share by way of a block trade on the floor of the stock exchange as well as an off-market transfer. The block trade was executed on December 05, 2023 and settled on December 06, 2023. The off-market trade was initiated on December 05, 2023 and concluded on December 06, 2023. The Closing Date under the SPA is December 07, 2023. For more details, please refer to Paragraph 2.1.10 of the LOF.*

*(6) Assuming the completion of acquisition of the remaining Promoter Seller Shares under the SPA. In this regard, please note that 3,43,750 Equity Shares constituting 0.13% of the Voting Share Capital of the Target Company will not be acquired by the Acquirer as the same were sold by the Sellers on the floor of the stock exchange, and therefore, the total Post Offer shareholding of the Acquirer (assuming completion of acquisition of all Promoter Sellers Shares under the SPA and full acceptance under the Open Offer) stands at 21,33,99,501 Equity Shares constituting 82.61% of the Voting Share Capital, instead of 21,37,43,251 Equity Shares constituting 82.74% of the Voting Share Capital. For more details, please refer to Note (7) to Paragraph 4.20 of the LOF.*

*(7) The pre Open Offer shareholding of the public is based on the shareholding (from beneficiary position data) as of January 01, 2024, as disclosed in the LOF.*

8. In relation to the disclosures relating to the Target Company and the Sellers, the Acquirer has relied on the information provided by the Target Company and the Sellers or as available in public domain and has not independently verified the accuracy of details of the Target Company or the Sellers. Subject to the aforesaid, the Acquirer and its directors, severally and jointly, accept full responsibility for the information contained in this Post Offer Advertisement and also for the obligations of the Acquirer under the SEBI (SAST) Regulations. The Acquirer would be responsible to ensure compliance with the SEBI (SAST) Regulations.

9. A copy of this Post Offer Advertisement is available on the websites of SEBI, NSE and BSE, and at the registered office of the Target Company.

ISSUED ON BEHALF OF THE ACQUIRER BY MANAGER TO THE OPEN OFFER

| MANAGER TO THE OPEN OFFER | REGISTRAR TO THE OPEN OFFER |
|---|---|
| SBICAPS<br>Complete Investment Banking Solutions<br>**SBI Capital Markets Limited**<br>Unit No. 1501, 15th Floor, A & B Wing,<br>Parinee Crescenzo Building,<br>Plot C-38, G Block, Bandra Kurla Complex,<br>Bandra (East), Mumbai – 400 051, Maharashtra, India<br>**Tel**: +91 22 4006 9807<br>**Website**: www.sbicaps.com<br>**E-mail**: sanghi.openoffer@sbicaps.com<br>**Contact Person**: Janardhan Wagle / Sambit Rath / Karan Savardekar<br>**SEBI Registration No.**: INM000003531 | LINK Intime<br>**Link Intime India Private Limited**<br>C 101, 247 Park, Lal Bahadur Shastri Marg, Vikhroli (West), Mumbai - 400083, Maharashtra, India<br>**Tel**: +91 810 811 4949<br>**Fax**: +91 22 4918 6195<br>**E-mail**: sanghi.offer2023@linkintime.co.in<br>**Contact Person**: Pradnya Karanjekar<br>**Website**: www.linkintime.co.in<br>**SEBI Registration No.**: INR000004058 |

Place: Mumbai
Date: February 9, 2024

Adfactors 583



## తెలుగు ఠీవి మన పివి


# భారతరత్నం






### తొలిసారి తెలుగు బిడ్డకు దేశ అత్యున్నత పురస్కారం
### - జర్నలిస్టు నుంచి ప్రధానిగా పీవీ ప్రస్థానం

**పదవులకే వన్నెలు చెక్కిన శిల్పి సంస్కరణల ఆద్యుడు అపర మేధావి పండితమూర్తి పాములపర్తి వేంకట నరసింహారావు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇచ్చి గౌరవించడం తెలంగాణకే కాక దేశానికే గొప్ప గర్వకారణం. కేంద్రంలో విదేశాంగ, రక్షణ, మానవ వనరుల శాఖ మంత్రి గా పనిచేసి దేశానికి కీర్తిని అందించిన కిరీటీ. దేశవ్యాప్తంగా నవోదయ పాఠశాలు నెలకొల్పి ఎందరో గ్రామీణ పిల్లలకు ఉచితంగా భోజన వసతి విద్యనందిస్తున్న రూప శిల్పి ఇవి గ్రామీణ భారతావనికి కలికితురాయివంటివి. ఉమ్మడి రాష్ట్రంలో పివి చేసిన సంస్కరణలు చిరస్మరణీయం. భారతదేశాన్ని పునర్నిర్మించిన నిజమైన నాయకుడు, దార్శనికుడైన పీవీ పట్ల మాత్రం ఉద్దేశపూర్వక ఉపేక్షను ప్రదర్శించింది. ఆర్థిక రంగం నుంచి అణుశక్తి కార్యక్రమం వరకు, అంతర్గత భద్రత నుంచి విదేశాంగ విధానం వరకు అన్నింటిపైనా తనదైన ముద్రవేసిన తెలుగుబిడ్డ పీవీ- ఆధునిక భారత చరిత్రను మేలు మలువు తిప్పిన రాజనీతిజ్ఞుడు. ఆ మహానుభావుడు అందించిన భూసంస్కరణలు, ప్రత్యేకంగా తెలంగాణలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకోని వచ్చి ఇప్పుడు ఫలాలు అందరూ అనుభవిస్తూన్నారు. మంథని శాసనసభ్యుడుగా, మానేరు నది పై వారిది నిర్మింపచేసి, ఆ ప్రాంతవారికి ఎనలేని సౌకర్యం కల్పించినారు. ఇప్పటికీ ఈ తరం ప్రజలు కూడా పివి ని ఎంతగానో కోనియాడుతుంటారు.**









మాజీ ప్రధాని, దివంగత పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న'ను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఆయన పూర్తి పేరు పాములపర్తి వెంకట నరసింహారావు. తెలంగాణలోని వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921, జూన్ 28న రుక్మాబాయి, సీతారామారావు దంపతులకు పీవీ జన్మించారు. ఆ తర్వాత పూర్వపు కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయన్ను దత్తత తీసుకోవడంతో పాములపర్తి వెంకట నరసింహారావు అయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ, బాంబే, నాగ్ పూర్ విశ్వ విద్యాలయాల్లో చదువుకున్నారు. అనంతరం స్వాతంత్ర్యోద్యమ సమయంలో దేశం కోసం పోరాడిన ఆయన..

రాజకీయాల వైపు అడుగులు వేశారు. 1951లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో సభ్యుడిగా స్థానం పొందారు. తన రాజకీయ జీవితాన్ని జర్నలిస్టుగా ప్రారంభించి, కాకతీయ పత్రికలో 'జయ' అనే మారుపేరుతో 1950 ప్రాంతంలో ఆర్టికల్స్ రాశారు. 1957లో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థిగా మంథని నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత 1962, 1967, 1972లో వరుసగా విజయం సాధించారు. ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచిన అనంతరం ఆయనకు మంత్రి పదవి దక్కింది. తొమ్మిదేళ్ల పాటు ఆయన న్యాయ, సమాచార, వైద్య, దేవాదాయ శాఖల మంత్రిగా పని చేశారు.

### పీఎంగా అప్పుడే



ఎంపీగా ఎన్నికైన అనంతరం పీవీ కేంద్ర కేబినెట్ లో మంత్రిగా పని చేశారు. 1991లో రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్న ఆయన.. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యతో ఆ నిర్ణయం విరమించుకున్నారు. 1991 నుంచి 96 వరకూ దేశ ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించి సేవలందించారు. దేశ అత్యున్నత పదవి చేపట్టిన తొలి తెలుగు వ్యక్తిగా, దక్షిణ భారతీయుడిగా చరిత్రలో నిలిచిపోయారు. మొట్ట మొదటిసారి కాంగ్రెస్ పార్టీ నుండి నెహ్రూ కుటుంబానికి చెందని వ్యక్తి ఐదు సంవత్సరాలు దేశాన్ని ఏలిన దక్షిణ భారతదేశానికి చెందిన తెలంగాణ ప్రాంతవు పాములపర్తి వేంకట నరసింహారావు ప్రధాని పదవిని అధిష్టించి సామాన్యుడు అంగ బలం లేని వ్యక్తి దేశాధినేత కావచ్చని నిరూపించినాడు. పివి గొప్ప తత్వవేత్త మహా మేధావి అనేక గ్రంథాలు రచించిన పండితమూర్తి అపర రాజకీయ చాణుక్యుడు.

### ప్రధాని పదవి చేపట్టినప్పుడు రోజువారీ ఖర్చులకు డబ్బుల్లేని స్థితిలో దేశం

పీవీ నర్సింహా రావు భారత తొమ్మిదవ ప్రధాని. హిందీయేతర బెల్ట్ నుండి రెండో ప్రధాని. దక్షిణాది నుండి తొలి ప్రధాని. రాజీవ్ గాంధీ హత్య అనంతరం కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేకుండా పోవడంతో పీవీ నర్సింహా రావు ఆమోదయోగ్యుడిగా కనిపించారు. అప్పటికి ఆయన దాదాపు రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, నంద్యాల నుండి గంగుల ప్రతాప్ రెడ్డితో రాజీనామా చేయించి, లోకసభకు పంపించారు. తెలుగువాడు కావడంతో ఎన్టీఆర్ నాడు టీడీపీ తరఫున పోటీ పెట్టలేదు. నెహ్రూ-గాంధీయేతర కుటుంబం నుండి క్లిష్ట సమయంలో పూర్తికాలం పూర్తి చేసుకున్న మొదటి ప్రధాని పీవీ. 1990 చివరి నాటికి భారత ఆర్థికపరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటింది. చమురు ఖరీదుగా మారింది. దిగుమతికి తగినంత విదేశీ మారకద్రవ్యం లేదు. చేతిలోని విదేశీ మారకద్రవ్యపు నిల్వలు మూడు వారాలకే సరిపోతాయి. 1991 జనవరి నాటికి ప్రభుత్వం దివాళా తీసే పరిస్థితి. రుపాయి విలువ పడిపోయింది. అప్పులు పుట్టలేదు.

### విమానంలో బంగారాన్ని పంపి తాకట్టు పెట్టి అప్పు

పీవీకి ముందు బంగారాన్ని తనఖా పెట్టి కొంత సొమ్ము తెచ్చి, అప్పులు తీర్చాల్సిన దుస్థితి. 67 టన్నుల బంగారాన్ని విమానాంలో ఇంగ్లాండ్కు పంపి ఐఎంఎఫ్ వద్ద కుదువపెట్టి 2.2 బిలియన్ డాలర్ల రుణం తెచ్చారు. ద్రవ్యలోటు 12.7 చారిత్రక గరిష్టానికి చేరుకుంది. ప్రభుత్వ రుణం జీడీపీలో 53 శాతానికి చేరుకుంది. అప్పటి నుంచి సంస్కరణలు అమలు చేశారు. దేశాన్ని ఆర్థిక కష్టాల నుండి గట్టెక్కించేందుకు స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోవడానికి అధికారులకు అవకాశం కల్పించారు.

చెల్లింపుల సంక్షోభం నుండి గట్టెక్కించేందుకు రూపాయి విలువ తగ్గించారు. దీనిని రెండు విడతలుగా తగ్గించారు. 1991 జూలై 1 9 పైసలు, ఆ తర్వాత రెండు రోజులకు మరో 11 పైసలు తగ్గించారు. ఆయన సంస్కరణల వల్ల దీంతో ద్రవ్యోల్బణం తగ్గి, ఎగుమతులు పెరగడానికి అవకాశం ఏర్పడింది. ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణను ప్రతిపాదించారు. పన్ను సంస్కరణలు తెచ్చారు. ఇవి ఆదాయం పెరిగి, ఖర్చులు తగ్గేందుకు దోహదపడ్డాయి.

మన్మోహన్ సింగ్ను కేంద్ర ఆర్థికమంత్రిగా నియమించారు.

తర్వాత మారిన దేశ ఆర్థిక స్థితిగతులు

వడ్డీ రేట్లకు సంబంధించి బ్యాంకులకు స్వేచ్ఛ ఇచ్చారు. ప్రయివేటు బ్యాంకుల ఏర్పాటుకు వీలు కల్పించి పోటీతత్వాన్ని నింపారు. సెబికి 1992లో చట్టబద్ధత కల్పించారు. 1991లో నూతన పారిశ్రామిక విధానం తెచ్చారు. ఎనిమిది రంగాలు మినహా మిగతా అన్ని రంగాల్లో ప్రయివేటు అడుగు పెట్టేందుకు అవకాశం కల్పించారు. విదేశీ పెట్టుబడులకు అనుమతి, కొన్నింట 100 శాతం వరకు



అనుమతించారు. పీవీ సంస్కరణలతో కరెంట్ ఖాతా లోటు తగ్గుముఖం పట్టింది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. ప్రయివేటు పెట్టుబడులు, విదేశీ పెట్టుబడులు పెరిగింది. పీవీ నరసింహా రావు సంస్కరణలు, ఆ తర్వాత నరేంద్ర మోడీ వరకు వచ్చిన ప్రభుత్వాల దూరదృాఎష్టి కారణంగా 1991లో ఈ మూడు దశాబ్దాల్లో విదేశీ మారకపు నిల్వలు 500 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. లైసెన్స్ రాజ్కు చెల్లుచీటీ పాడారు.

పీవీ అమలు చేసిన సంస్కరణలే నేడు.. దేశానికి వెన్నుముకగా నిలిచాయి. అందుకే ఆయనకు భారతరత్న ఇవ్వాలనే డిమాండ్ అన్ని వర్గాల నుంచి వచ్చింది. చివరికి కేంద్రం ఆ డిమాండ్ ను నెరవేర్చింది.

**- దండంరాజు రాంచందర్ రావు**
**9849592958**





### ఉమ్మడి ఏపీ సీఎంగా..

1971లో జరిగిన పరిణామాలతో పీవీని కాంగ్రెస్ అధిష్టానం ఉమ్మడి ఏపీ సీఎంగా నియమించింది. రెండేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగిన ఆయన.. రాష్ట్ర రాజకీయాలకు గుడ్ బై చెప్పి.. 1977లో హనుమకొండ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి కేంద్ర రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1980లో జరిగిన ఎన్నికల్లో మరోసారి ఇదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచి ఆ తర్వాత 1984, 89 సంవత్సరాల్లో మహారాష్ట్రలోని రాంటెక్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు.

### ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు

భారతదేశ చరిత్రను నిర్ణయాత్మకంగా మార్చిన వ్యక్తి. విధిలేని పరిస్థితుల్లో అధికారం అతని తలుపు తట్టిన సమయంలో, దేశం మండల్ (వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లు) మరియు రామ మందిరం (బాబ్రీ మసీదుపై హిందూ జాతీయవాద వాదనలు) ప్రాతినిధ్యం వహించే రాజకీయ శక్తుల మధ్య సమర్థవంతంగా విభజించబడింది. దేశం సామాజిక పతనం అంచున ఉండటమే కాదు, కాంగ్రెస్ పార్టీ కూడా రాజకీయంగా ఆయనను అణగదొక్కే దిశగా ప్రయత్నం మొదలు పెట్టినారు. అతి తక్కువ కాలంలోనే ఆయన తన పార్టీ పతనాన్ని అరికట్టడమే కాకుండా స్వాతంత్ర్యోద్యమం నుండి అత్యంత ఉత్పాదక రాజకీయ వేదికలపై దేశాన్ని ఏకం చేయగలిగిన ఘనత పివిదే. దేశం విదేశీ నిల్వల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో పీవీ.. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ వంటి ఆర్థిక సంస్కరణలతో గాడిన పెట్టారాయన.





## వివాదాస్పదరీతిలో భారత్-బంగ్లాదేశ్ ఫైనల్.. హద్దులు దాటిన బంగ్లా ఫ్యాన్స్

దక్షిణాసియా అండర్-19 మహిళల ఫుట్బాల్ టోర్నమెంట్ భారత్-బంగ్లాదేశ్ ఫైనల్ గందరగోళంగా ముగిసింది. నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్న ఈ తుదిపోరులో చివరికి ఇరు జట్లను సంయుక్తంగా విజేతగా ప్రకటించారు. అసలేం జరిగిదంటే...భారత్-బంగ్లా ఫైనల్ హోరాహోరీగా సాగింది. మ్యాచ్ ప్రారంభమైన కొద్దిసేపటికీ ఇండియా గోల్ సాధించింది. 8వ నిమిషంలో షిబానాదేవి గోల్ కొట్టి శుభారంభం చేసింది. భారత్ అదే జోరును కొనసాగిస్తూ ఫస్ట్ హాఫ్ను 1-0తో ముగించింది. సెకండ్ హాఫ్లో బంగ్లాదేశ్ వుంజుకుంది. బంగ్లా ప్లేయర్ సగోరిక గోల్ చేసి స్కోరును 1-1తో సమం చేసింది. దీంతో మ్యాచ్ ఫలితం పెనాల్టీ షూటౌట్కు దారితీసింది. పెనాల్టీ షూటౌట్ ఆసక్తికరంగా సాగింది. షూటౌట్లో కూడా భారత్, బంగ్లా 5-5తో సమంగా నిలిచాయి. దాంతో షూటౌట్ను కొనసాగించారు. గోల్కీపర్లతో సహా 11 మంది గోల్స్ చేయడంతో ఇరు జట్ల స్కోరు 11-11తో సమమైంది. ఇలాంటి సందర్భాల్లో ఫలితం తేలేవరకు షూటౌట్ను కొనసాగిస్తారు. కానీ మ్యాచ్ రిఫరీ షూటౌట్ను ఆపేసి, ఇరు జట్ల కెప్టెన్లను పిలిచి టాస్ వేసి విజేతను నిర్ణయించారు. టాస్లో భారత్కు అదృష్టం వరించింది. దీంతో ఇండియాను విజేతగా ప్రకటించారు.బంగ్లాదేశ్ జట్టు ఈ ఫలితాన్ని అంగీకరించలేదు. స్టేడియంలోనే నిరసనకు దిగారు. గంటన్నర దాటినా అక్కడి వాతావరణంలో మార్పు రాలేదు. మరోవైపు బంగ్లాదేశ్ అభిమానులు భారత ప్లేయర్లపై నీళ్ల బాటిళ్లు విసురుతూ హద్దులు దాటారు. దీంతో భారత్ జట్టు మైదానాన్ని వీడి డ్రెస్సింగ్ రూమ్కు వెళ్లింది. వివాదం సద్దుమణగకపోవడంతో చివరికి భారత్-బంగ్లాదేశ్ ఇరు జట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించారు.అయితే టాస్ ఫలితాన్నిఒప్పుకోని బంగ్లాదేశ్ అసలు టాస్కు ఎందుకు వచ్చిందని భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందే తమ నిర్ణయాన్ని తెలిపితే గౌరవంగా ఫైనల్ మ్యాచ్ ముగిసేదని అంటున్నారు.

### ఘోరమైన తప్పు చేశా...

# కోహ్లి గురించి అది నిజం కాదు!





స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి గురించి చెప్పిన వ్యాఖ్యలను దక్షిణాఫ్రికా దిగ్గజ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ వెనక్కి తీసుకున్నాడు. ఘోరమైన తప్పుచేశానని, తాను చెప్పిన విషయాల్లో వాస్తవం లేదని డివిలియర్స్ పేర్కొన్నాడు. అసలేం జరిగిందంటే.. ఇంగ్లండ్తో తొలి రెండు టెస్టులకు కోహ్లి వ్యక్తిగత కారణాలతో జట్టుకు దూరమైన విషయం తెలిసిందే

అయితే కోహ్లి అందుబాటులో ఉండకపోవడానికి గల స్పష్టమైన కారణాలు ఎవరికీ తెలియదు. ఈ విషయంలో డివిలియర్స్ తన యూట్యూబ్ ఛానెల్లో మాట్లాడుతూ.. 'విరాట్ కోహ్లికి కుటుంబం ఎంతో ప్రాధాన్యం. కోహ్లి- అనుష్క శర్మ రెండోసారి పేరేంట్స్ కాబోతున్నారు' అని చెప్పాడు. కోహ్లికి అత్యంత సన్నిహితుడైన డివిలియర్స్ స్వయంగా ఈ విషయాన్ని చెప్పడంతో అది నిజమేనని, అందుకే కోహ్లి జట్టుకు దూరమయ్యాడని అందరూ భావించారు.

కానీ తాజాగా డివిలియర్స్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నేను ఘోరమైన తప్పు చేశా. అదే సమయంలో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేశా. అది నిజం కాదు. విరాట్ కోహ్లి కుటుంబంలో ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు. కానీ మంచి జరగాలని కోరుకుంటున్నా. కోహ్లి బాగుండాలి. అతడు ఆటకు విరామం తీసుకోవడానికి గల కారణం ఏమైనప్పటికీ.. మరింత బలంగా, మెరుగ్గా, తాజాగా రీఎంట్రీ ఇవ్వాలని ఆశిస్తున్నా" అని డివిలియర్స్ పేర్కొన్నాడు.

మరోవైపు విరాట్ కోహ్లి ఇంగ్లండ్తో మూడు, నాలుగు టెస్టులకు కూడా దూరం కానున్నట్లు తెలుస్తోంది. అంతేగాక చివరి టెస్టులోనూ అతడు అందుబాటులో ఉండటం అనుమానమే అని సమాచారం. కాగా, ఇంగ్లండ్ సిరీస్లో పాల్గొనడంపై కోహ్లి తన నిర్ణయాన్ని ఇంకా వెల్లడించలేదని ఇటీవల బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు.అయిదు టెస్టుల సిరీస్లో భాగంగా ఫిబ్రవరి 15 నుంచి రాజ్కోట్ వేదికగా మూడో టెస్టు ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 23నుంచి రాంచీలో నాలుగో టెస్టు, మార్చి 7వ తేదీ నుంచి చివరి టెస్టు ధర్మశాలలో జరగనుంది.

# పుజారా మరో సెంచరీ.. రీఎంట్రీ లోడింగ్!



టీమిండియా సీనియర్ బ్యాటర్ చెతేశ్వర్ పుజారా పరుగుల వరద పారిస్తున్నాడు. రంజీ ట్రోఫీలో సౌరాష్ట్ర తరఫున ఆడుతున్న పుజారా మరో సెంచరీతో సత్తాచాటాడు. రాజస్థాన్తో జరుగుతున్న మ్యాచ్లో 110 పరుగులు సాధించాడు. 33 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును శతకంతో ఆదుకున్నాడు.

పుజారా పోరాటంతో సౌరాష్ట్ర తొలి రోజు ఆటలో రాజస్థాన్పై పైచేయి సాధించింది. శుక్రవారం ఆట ముగిసేసరికి నాలుగు వికెట్లు కోల్పోయి 242 పరుగులు చేసింది. ఇవాళ ఆటలో ఆఖరి బంతికి పుజారా ఔటయ్యాడు. కూక్నా బౌలింగ్లో వికెట్ల ముందు దొరికిపోయాడు. షెల్డన్ జాక్సన్ (78★) క్రీజులో ఉన్నాడు.

కాగా, సూపర్ ఫామ్లో ఉన్న పుజారా తిరిగి టీమిండియాలో చోటు దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంగ్లండ్తో చివరి మూడు టెస్టులకు భారత జట్టును బీసీసీఐ ఇంకా ప్రకటించిన విషయం తెలిసిందే. విరాట్ కోహ్లి అందుబాటులో ఉండే విషయంపై స్పష్టత రాకపోవడం, ఎన్సీఏలో కోలుకుంటున్న రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ ఫిట్నెస్ నివేదిక ఇంకా వెలువడకపోవడంతో సెలక్టర్లు భారత జట్టును ఖరారు చేయలేదు.

మరోవైపు శ్రేయస్ అయ్యర్కు వెన్నునొప్పి తిరగబెట్టడంతో అతడు చివరి మూడు టెస్టులకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఫామ్లో ఉన్న పుజారా టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చే ఛాన్సు బలంగా ఉన్నాయి. అయితే స్వదేశంలో యువ ఆటగాళ్లు రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్లకు అవకాశాలు ఇవ్వాలనే ఆలోచనతో సెలక్టర్లు ఉంటే పుజారాకు నిరాశ తప్పదు.

కాగా, రంజీ ట్రోఫీలో పుజారా జార్ఖండ్పై డబుల్ సెంచరీ సాధించాడు. 243 పరుగులతో నాటౌట్గా నిలిచాడు. హర్యానా జట్టుపై 49, 43 పరుగులు, విదర్భపై 43, 66 పరుగులు చేశాడు. ఇటీవల సర్వీసెస్ జట్టుతో జరిగిన మ్యాచ్లో 91 పరుగులు చేసి తృటిలో సెంచరీని చేజార్చుకున్నాడు. ఇవాళ రాజస్థాన్తో జరిగిన మ్యాచ్లోనూ సెంచరీతో కదం తొక్కాడు. ఇక టీమిండియాకు దూరమై పుజారా దాదాపు ఎనిమిది నెలలు దాటింది. గతేడాది జరిగిన వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్లో చివరిగా ఆడాడు.

# చరిత్ర సృష్టించిన వార్నర్




ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ అరుదైన ఘనత సాధించాడు. క్రికెట్లోని మూడు ఫార్మాట్లలో 100 మ్యాచ్లు ఆడిన తొలి ఆస్ట్రేలియా ప్లేయర్గా చరిత్రకెక్కాడు. హోబర్ట్ వేదికగా వెస్టిండీస్తో జరుగుతున్న తొలి టీ20లో ఈ ఘనత అందుకున్నాడు. అయితే ఓవరాల్గా ఈ రికార్డు సాధించిన మూడో ప్లేయర్ వార్నర్.

అంతకుముందు అన్ని ఫార్మాట్లలో వేర్వేరుగా 100 మ్యాచ్లు ఆడిన రికార్డు ఇద్దరు పేరిట మాత్రమే ఉండేది. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి, న్యూజిలాండ్ బ్యాటర్ రాస్ టేలర్ ఈ ఘనత సాధించారు. భారత్ తరఫున కోహ్లి 113 టెస్టులు, 292 వన్డేలు, 117 టీ20లు ఆడాడు. కివీస్కు ప్రాతినిథ్యం వహించిన టేలర్ 112 టెస్టులు, 236 వన్డేలు, 102 టీ20లు ఆడాడు.

అయితే ఈ స్పెషల్ టీ20లో డేవిడ్ వార్నర్ విధ్వంసం సృష్టించాడు. 36 బంతుల్లో 70 పరుగులు సాధించాడు. 12 ఫోర్లు, ఒక సిక్సర్ బాది ఆస్ట్రేలియా ఇన్నింగ్స్లో టాప్ స్కోరర్గా నిలిచాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్కు వచ్చిన ఆసీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 213 చేసింది. వార్నర్, జోస్ ఇంగ్లిస్ (39; 25 బంతుల్లో) తొలి వికెట్కు 8 ఓవర్లలోనే 93 పరుగులు జోడించారు. వార్నర్ 22 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదాడు.

ఈ క్రమంలో వార్నర్ మరో ఘనత సాధించాడు. 100వ మ్యాచ్లో అన్ని ఫార్మాట్లలో 50+ స్కోరు చేసిన ఏకైక క్రికెటర్గా నిలిచాడు. అయితే వార్నర్ ఔటైన తర్వాత ఆసీస్ వరుసగా వికెట్లు కోల్పోయింది. కానీ ఆఖర్లో టిమ్ డేవిడ్ (37★; 17 బంతుల్లో), వికెట్ కీపర్ మాథ్యూ వేడ్ (21; 14 బంతుల్లో) విధ్వంసకర బ్యాటింగ్ చేశారు. ఫోర్లు, సిక్సర్లతో హోరెత్తించారు. వెస్టిండీస్ బౌలర్లు రసెల్ మూడు వికెట్లు, అల్జారీ జోసెఫ్ రెండు వికెట్లు పడగొట్టారు. కాగా, ఈ ఏడాది ఆరంభంలో వార్నర్ వన్డే, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. టీ20 ఫార్మాట్ మాత్రమే వార్నర్ ఆడుతున్నాడు.



## గెటింగ్ బెటర్ అంటూ గాయంపై అప్డేట్ ఇచ్చిన జడేజా

ఇంగ్లండ్తో స్వదేశంలో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్లో భాగంగా ఇప్పటి వరకు జరిగిన రెండు టెస్టుల్లో భారత్, ఇంగ్లండ్ జట్లు చెరో విజయం సాధించి సమ ఉజ్జీలుగా ఉన్నాయి. చివరి మూడు టెస్టుల కోసం భారత జట్టును ఎంపిక చేయడానికి ముందు టీమిండియా ఆల్రౌండర్ రవీంద్ర జడేజా తన గాయంపై అప్డేట్ ఇచ్చాడు.తొలి టెస్టులో గాయపడిన జడేజా విశాఖలో జరిగిన రెండో టెస్టుకు దూరమయ్యాడు.

చివరి మూడు టెస్టులకు జట్టును ఎంపిక చేసేందుకు సెలక్టర్లు సిద్ధమవుతున్న వేళ జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ) నుంచి తన ఫొటోను షేర్ చేస్తూ గెటింగ్ బెటర్ అంటూ గాయంపై అప్డేట్ ఇచ్చాడు. దీనిని బట్టి జడేజా చివరి రెండు టెస్టులకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని భావించొచ్చు.

వైజాగ్ టెస్టులో వీరవిహారం చేసిన జస్ప్రీత్ బుమ్రా ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్లో అగ్రస్థానానికి చేరుకున్న తొలి ఇండియన్ పేసర్గా రికార్డులకెక్కాడు. 30 ఏళ్ల బుమ్రా ఆ టెస్టులో 9 వికెట్లు పడగొట్టి జట్టుకు విజయాన్ని అందించడమే కాకుండా పాట్ కమిన్స్, కగిసో రబడ, రవిచంద్రన్ అశ్విన్లను అధిగమించి అగ్రస్థానానికి చేరుకున్నాడు.

ఈ ఘనత సాధించిన నాలుగో ఇండియన్ బౌలర్గా రికార్డులకెక్కాడు. అతడికంటే ముందు అశ్విన్, రవీంద్ర జడేజా, బిషన్సింగ్ బేడీ ఉన్నారు.

## కోహ్లి బాటలో విలియమ్సన్.. ఏం చేశాడంటే?



ఇంగ్లండ్తో తొలి రెండు టెస్టులకు స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి వ్యక్తిగత కారణాలతో దూరమైన విషయం తెలిసిందే. మూడు, నాలుగు టెస్టులకు కూడా కోహ్లి అందుబాటులో ఉండటం అనుమానమే అని వార్తలు వస్తున్నాయి. విరాట్ గైర్హాజరీకి స్పష్టమైన కారణం తెలియనప్పటికీ తన భార్య అనుష్క శర్మ రెండో బిడ్డకు జన్మనివ్వడంతో దూరమయ్యాడనే కథనాలు చక్కర్లు కొడుతున్నాయి.

మరోవైపు న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ కూడా వ్యక్తిగత కారణాలతో ఆస్ట్రేలియాతో జరగనున్న టీ20 సిరీస్కు దూరమవుతున్నాడు. మూడో సారి తండ్రి కాబోతున్న కేన్ మామ తన కుటుంబంతో సమయాన్ని గడపాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభమయ్యే ఆసీస్ మూడు టీ20ల సిరీస్కు అందుబాటులో ఉండట్లేదు.

ప్రస్తుతం అతడు కివీస్ జట్టుతోనే ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్లో భాగంగా చివరి మ్యాచ్కు సన్నద్ధమవుతున్నాడు. తొలి టెస్టులో కేన్ విలియమ్సన్ రెండు ఇన్నింగ్స్లోనూ సెంచరీ సాధించాడు. తొలి ఇన్నింగ్స్లో 118 పరుగులు (289 బంతులు), రెండో ఇన్నింగ్స్లో 109 పరుగులు (132 బంతుల్లో) చేశాడు. సూపర్ ఫామ్లో ఉన్న విలియమ్సన్ ఆసీస్ టీ20 సిరీస్కు లేకపోవడం న్యూజిలాండ్కు ప్రతికూలాంశమే.

అయితే ఆస్ట్రేలియాతో జరిగే టెస్టు సిరీస్కు అందుబాటులో ఉండే విషయంపై కేన్ విలియమ్సన్ స్పష్టత ఇవ్వలేదు. స్వదేశంలో ఆసీస్తో న్యూజిలాండ్ మూడు టీ20లు, రెండు టెస్టులు ఆడనుంది. టీ20 ప్రపంచకప్ ముందు ఇరు జట్లకు ఇదే ఆఖరి పొట్టిఫార్మాట్ సిరీస్. మరోవైపు విలియమ్సన్తో పాటు గాయం కారణంగా డారిల్ మిచెల్ కూడా ఆసీస్ టీ20 సిరీస్కు దూరమవుతున్నాడు.

## టీమిండియాకు మరో స్టార్ బ్యాట్స్మన్ దూరం!



మరి మీరు? ప్రస్తుతం టీమిండియా స్వదేశంలో ఇంగ్లండ్ తో ఐదు టెస్టుల సిరీస్ ఆడుతోంది. మాజీ సారథి విరాట్ కోహ్లీ వ్యక్తిగత కారణాలతో సిరీస్ లో మరో రెండు టెస్టులకు దూరమయ్యాడు. గాయాలతో బాధపడుతున్న కేఎల్ రాహుల్ తొలి రెండు టెస్టులకు, జడేజా రెండో టెస్టుకు దూరమయ్యారు. ఇప్పుడు మరో స్టార్ బ్యాట్స్ మన్ జట్టుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. టాపార్డర్ ఆటగాడు శ్రేయాస్ అయ్యర్ వీపు నొప్పి, గజ్జల్లో గాయంతో బాధపడుతున్నాడు. టీమిండియా, ఇంగ్లండ్ మధ్య మూడో టెస్టు ఈ నెల 15 నుంచి రాజ్ కోట్ లో జరగనుంది. ఈ మ్యాచ్ లోనే కాదు, మిగతా రెండు టెస్టుల్లోనూ శ్రేయాస్ అయ్యర్ ఆడేది అనుమానంగా మారింది. రెండో టెస్టు ముగిశాక అందరి క్రికెట్ సామగ్రి విశాఖ నుంచి రాజ్ కోట్ కు తరలించగా, శ్రేయాస్ అయ్యర్ కిట్ ను మాత్రం అతడి స్వస్థలం ముంబయికి తరలించారు. గాయం తీవ్రత దృష్ట్యా శ్రేయాస్ అయ్యర్ మిగిలిన మూడు టెస్టులకు అందుబాటులో ఉండబోవడంలేదని ఈ పరిణామం ద్వారా అర్థమవుతోంది. ఐదు టెస్టుల సిరీస్ లో తొలి టెస్టును ఇంగ్లండ్ గెలవగా, రెండో టెస్టులో టీమిండియా విజయం సాధించి సిరీస్ ను 1-1తో సమం చేసింది. మిగతా మూడు టెస్టుల్లో ఆడే టీమిండియాను సెలెక్టర్లు నేడు ఎంపిక చేయనున్నారు.

## పృథ్వీ షా రీఎంట్రీ అదుర్స్.. మెరుపు శతకం!



గాయంతో ఆటకు దూరమైన టీమిండియా యువ ఓపెనర్ పృథ్వీ షా గ్రాండ్ రీఎంట్రీ ఇచ్చాడు. రంజీ ట్రోఫీలో ముంబయి తరఫున బరిలోకి దిగిన పృథ్వీ షా భారీ శతకం సాధించాడు. ఛత్తీస్గఢ్తో జరుగుతున్న మ్యాచ్లో పరుగుల వరద పారించాడు. 107 బంతుల్లో సెంచరీని సాధించిన అతడు 159 పరుగుల వద్ద ఔటయ్యాడు. 18 ఫోర్లు, మూడు సిక్సర్లు బాదాడు.

టాలెంట్కు కొదవలేని పృథ్వీ షా టీమిండియా స్టార్ బ్యాటర్ అవుతారని భావించారంతా. కానీ తన కెరీర్ను గొప్పగా తీర్చిదిద్దుకోలేక భారత జట్టులో చోటు కోల్పోయాడు. అయితే ఇంగ్లండ్ కౌంటీ క్రికెట్లో పృథ్వీ పరుగుల వరద పారించాడు. నార్తంప్టన్షైర్ తరఫున శతకాల మోత మోగించాడు. ఓ డబుల్ సెంచరీతో పాటు విధ్వంసకర సెంచరీ బాదాడు. తిరిగి టీమిండియాలో చోటు సంపాదించుకునే తరుణంలో దురదృష్టం అతడిని వెంటాడింది. గాయపడి ఆటకు దూరమయ్యాడు. ఆరు నెలలకుపైగా శ్రమించి పూర్తి ఫిట్నెస్ సాధించాడు. తిరిగి రంజీటఫీలో రీఎంట్రీ ఇచ్చాడు. అయితే ఛత్తీస్గఢ్ మ్యాచ్ కంటే ముందు బెంగాల్ పోరులో ఆడాడు. 42 బంతుల్లో 35 పరుగులు చేశాడు. మంచి ప్రారంభానికి దక్కించుకున్న అతడు భారీస్కోరును సాధించలేకపోయాడు. కానీ గత మ్యాచ్లోని పొరపాటును ఇవాళ సరిదిద్దుకున్నాడు.కాగా, ఛత్తీస్గఢ్తో జరుగుతున్న మ్యాచ్లో ముంబయి ఆధిపత్యం చెలాయిస్తోంది. తొలి రోజు ఆటలో 75 ఓవర్లకు ముంబయి వికెట్ నష్టానికి 280 పరుగులు చేసింది. భూపేన్ లాల్వానీ (95★)తో కలిసి పృథ్వీ షా జట్టుకు గొప్ప ఆరంభాన్ని ఇచ్చాడు. వీరిద్దరు తొలి వికెట్కు 244 పరుగులు జోడించారు. ప్రస్తుతం క్రీజులో భూపేన్తో పాటు భత్కల్ ఉన్నాడు.

# బాలయ్య లిస్ట్‌లో మరో యంగ్ డైరెక్టర్

ఈ మధ్య యంగ్ డైరెక్టర్స్ అందరూ కూడా బాలయ్య వెంటపడుతున్నారు... అవునా అంటే అది నిజమని చెప్పాలి. రీసెంట్ మూవీస్ లిస్ట్ చూస్తే వాటి వెనకున్న డైరెక్టర్స్ అందరూ కూడా యంగ్ డైరెక్టర్లే అని చెప్పాలి. అఖండ తర్వాత యంగ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో వీర సింహారెడ్డి చేశారు. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయింది. ఆ తర్వాత వెంటనే మరో యంగ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తో 'భగవంత్ కేసరి' అంటూ గతే ఏడాది దసరాకి ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బాస్టర్ కొట్టారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద 100 కోట్లకు పైగా కలెక్షన్స్ అందుకుంది. భగవంత్ కేసరి తర్వాత ప్రజెంట్ బాబీతో తన 109 ప్రాజెక్ట్ చేస్తున్నాడు. వీళ్లతో పాటు రీసెంట్ గా హనుమాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కూడా బాలయ్యతో ఓ సినిమా తీయాలని అనుకుంటున్నట్లు చెప్పాడు. అంతేకాదు ఆయన కోసం నా దగ్గర కథ కూడా రెడీగా ఉందని అన్నారు. ఇదిలా ఉంటే.. బాలయ్య లిస్టులో మరో యంగ్ డైరెక్టర్ చేరిపోయాడు. అతను మరెవరో కాదు పవన్ కళ్యాణ్ కి గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ అందించిన హరీష్ శంకర్. లేటెస్ట్ ఫిలింనగర్ రిపోర్ట్స్ ప్రకారం.. బాలకృష్ణ – హరీష్ శంకర్ కాంబినేషన్లో ఓ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ తెరకెక్కబోతుందట. ఈ ప్రాజెక్ట్ ని కెవిఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించబోతున్నట్లు తెలిసింది. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయని, హరీష్ శంకర్ తో సినిమాకి బాలయ్య కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలోనే ఇందుకు సంబంధించి అఫీషియల్ అనౌన్స్మెంట్ కూడా వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. హరీష్ శంకర్ ఫస్ట్ టైమ్ బాలయ్యను డైరెక్ట్ చేస్తుండడంతో ఈ ప్రాజెక్టు పై ఇండస్ట్రీ వర్గాల్లో అప్పుడే అంచనాలు మొదలైపోయాయి.



# చిరంజీవితో యండమూరి వివాదం

మెగాస్టార్ చిరంజీవి ప్రఖ్యాత రచయిత యండమూరి వీరేంద్రనాథ్ మధ్య అప్పట్లో వివాదాలున్నట్లు మీడి యాలో కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఓ సందర్భంలో మెగా బ్రదర్ నాగబాబు యండ మూరిపై తనదైన శైలిలో నిప్పులు చెరిగారు. పబ్లిక్‌గానే ఈ సన్నివేశం చోటు చేసు కుంది. యండమూరి అని పేరు పెట్టకుండా నాగబాబు విమర్శలు గుప్పించారు. అప్పట్లో అది పెద్ద సంచలనమే అయింది. ఆ తర్వాత మళ్లీ చాలా గ్యాప్ తర్వాత చిరంజీవి– యండమూరి ఇటీవలే ఓ వేదికను పంచుకున్న సంగతి తెలిసిందే. ఆ వేదిక సాక్షిగానే చిరం జీవి జీవిత కథని రాసే అవకాశం యండ మూరికి కల్పించినట్లు చిరు ప్రకటిం చారు. ఇద్దరి మధ్య అంత గొడవైన తర్వాత జీవిత కథని రాసే అవకాశం మళ్లీ ఆయనకి ఇవ్వడం ఏంటి? అని మాత్రం విమర్శలు తెరపైకి రాలేద నుకోండి. ఎందుకంటే నేడు చిరంజీవి ఆస్థా నంలో





ఉన్నారంటే? కారణం యండమూరి అన్నది అందరికీ తెలిసిన వాస్తవం. ఆయన అందిం చిన కథలతోనే శివశంకర వర ప్రసాద్..మెగాస్టార్ అయ్యారు. ఆ బిరుదు కూడా యండమూరి అందించిందే. తాజాగా చిరంజీవి జీవిత కథని రాయడానికి యండమూరి స్వయంగా ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. యండ మూరి చొరవతోనే చిరంజీవి ఆ అవకాశం ఆయనకు ఇచ్చినట్లు యండమూరి రివీల్ చేసారు. ఈ సంద ర్భంగా చిరంజీవితో ఉన్న సాన్నిహిత్యాన్ని యండమూరి గుర్తు చేసుకున్నారు.'మంచుపల్లకి' సినిమాకి నేను డైలాగ్స్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఇక విభేదాలు భార్యాభర్తల మధ్య కూడా వస్తుంటాయి. అలాంటివి వస్తూనే ఉంటాయి. ఆ తరువాత కలిసిపోతూనే ఉం టాము. నాలుగేళ్ల తరువాత చిరంజీవి ఎలా రిసీవ్ చేసుకుంటాడో ఏమోనని నేను కాస్త భయపడ్డాను. కానీ ఆయన కళ్లలో అదే ప్రేమ కనిపించింది. ఆ రోజున ఆ వేదికపై నేనే అన్నాను మీ జీవిత చరిత్రను రాస్తే బాగుంటుందేమో అని. ఆయన ఆనందాశ్చర్యాలకు లోనవుతూ 'నిజంగా రాస్తారా .. నువ్వు రాస్తే అంత కంటే కావలసిందేముంటుంది? ఈ స్టేజ్ పై ఎనౌన్స్ చేయనా? అని అన్నారు. అలా అక్కడ ఆ ప్రకటన చేయడం జరిగింది. మా మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవు' అని యండమూరి వివరణ ఇచ్చారు.

# భీమా ఫస్ట్ సింగిల్ ఎదోఎదో మాయ



మాచో స్టార్ గోపీచంద్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా' మేకర్స్ ఫస్ట్ ఆఫర్ టీజర్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామో హన్ లావిష్‌గా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ ఎదో ఎదో మాయ సాంగ్‌ని విడుదల చేశారు. టీజర్ ప్రధానంగా సినిమా బ్యాక్‌డ్రాప్‌ను, గోపీ చంద్ పాత్రను టఫ్ కాప్‌గా పరిచయం చేయడంపై దృష్టి పెట్టగా, ఫస్ట్ సింగిల్ ద్వారా భీమా ప్రేమ కథను ప్రజెంట్ చేశారు., సలార్ ఫేమ్ రవి బస్రూర్ స్వరపరి చిన ఎదో ఎదో మాయ అద్భుతమైన రొమాంటిక్ నంబర్. కంపొజింగ్ చాలా ప్లజెంట్ వుంది, వెంటనే పాటతో ప్రేమలో పడతాము. కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యం కథానాయకుడు తాను గాఢంగా ప్రేమిస్తున్న అమ్మాయి పట్ల చూపే ఆరాధనను వర్ణిస్తుంది. అతను ఆమెతో సమయం గడపడానికి తన ఇగోలను పక్కన పెట్టే పోలీసు. టీచర్‌గా పరిచయమైన మాళవిక శర్మ కూడా పిల్లలతో కలిసి మెలిసి వారికి సహాయం చేస్తూ కనిపించింది. గోపీచంద్, మాళ విక జంట తెరపై లవ్లీ, బ్యూటీఫుల్ కెమిస్ట్రీని పంచుకున్నారు. అనురాగ్ కులకర్ణి వాయిస్ కట్టిప డేసింది. మొత్తంమీద పాట శాశ్వతమైన ముద్ర వేస్తుంది. ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ మరో కథానాయిక. స్వామి జె గౌడ సినిమా టోగ్రఫీని, సాలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

# విక్రమ్ 62వ ప్రాజెక్ట్‌లో ఎస్. జే. సూర్య

విలక్షణ నటుడు, ప్రముఖ హీరో చియాన్ విక్రమ్ ప్రస్తుతం తన 62వ ప్రాజెక్ట్‌ను ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌కు ప్రస్తుతం చియాన్ 62 అని వర్కింగ్ టైటిల్‌ను పెట్టారు. ఈ క్రేజీ ప్రాజెక్టులోకి విలక్షణ నటుడు ఎస్ జే సూర్య కూడా ఎంట్రీ ఇచ్చారు. నేడు ఈ విషయాన్ని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఎస్.యు. అరుణ్ కుమార్ గతంలో 'పన్నయ్యరుమ్ పద్మినియుమ్', 'సేతుపతి', 'సింధుబాద్', ఇటీవలి హిట్ 'చిత' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. చియాన్ విక్రమ్ ఈ సినిమాలో ఓ డిఫరెంట్ పాత్రలో



కనిపించనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీ తం అందిస్తున్నారు. శిబు థమీన్ కుమార్తె రియా శిబు ఈ చిత్రాన్ని హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్ మీద భారీ స్థాయిలో నిర్మిస్తు న్నారు. ఈ ప్రాజక్ట్‌కి సంబంధించి ప్రొడక్షన్ హౌస్ గతంలో ఒక ప్రత్యేక ప్రకటనను విడుదల చేసి అందరిలోనూ ఆసక్తిని రేకెత్తించింది. ఇప్పుడు విలక్షణ నటుడు ఎస్జె సూర్య ఎంట్రీతో మరింత ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశారు. ఈ చిత్రంలో ఎస్జె సూర్య మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపిస్తారని చిత్ర బృందం వెల్లడించింది. చియాన్ విక్రమ్, ఎస్ జే సూర్యల కల యికతో అభిమానులలో అంచనాలను పెంచడమే కాకుండా ట్రేడ్ వర్గాల్లో కూడా ఆసక్తిని క్రియేట్ చేసింది.

# కథకు తగ్గ పాత్రలను తీసుకున్నా?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డి పేదల కష్టనష్టాలను తెలుసుకుని వాటిని తీర్చటానికి చేసిన పాదయాత్ర ఆధారంగా రూపొందిన సినిమా యాత్ర. దీనికి కొనసాగింపుగా రూపొందిన చిత్రం యాత్ర 2. వై.ఎస్.ఆర్ పాత్రలో మలయాళ స్టార్ మమ్ముట్టి నటించగా ఆయన తనయుడు వై.ఎస్.జగన్ పాత్రలో కోలీవుడ్ స్టార్ జీవా నటించారు. 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్లో జరిగిన రాజకీయ పరిస్థితులు, వై.ఎస్.జగన్ పేదల కోసం చేసిన పాదయాత్ర ఆధారంగా యాత్ర 2 చిత్రాన్ని రూపొందించారు. ఫిబ్రవరి 8న విడుదల చేసిన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఘన విజయాన్ని సాధించడంతో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ను నిర్వహించింది. ఈ సందర్భంగా దర్శకుడు మహి వీ రాఘవ్ మీడియాతో మాట్లాడుతూ.. నేను తీసిన యాత్ర 2 కొందరికి నచ్చింది.. ఇంకొందరికి నచ్చలేదు.. తీసిందే పొలిటికల్ మూవీ, రాజకీయ నాయకుడి మీద కాబట్టి.. భిన్నాభిప్రాయాలు రావడం సహజం. కానీ ఓ స్టోరీ టెల్లర్గా, నేను అనుకున్న కథ, స్క్రిప్టు తీశాను. చాలా మందికి నా సినిమా నచ్చింది. అందరూ తమ తమ అభిప్రాయాలు పంచుకున్నారు. కొంత మంది పాజిటివ్గా రివ్యూ ఇచ్చారు. ఇంకొంత మంది నెగెటివ్ రివ్యూలు ఇచ్చారు. ఫిల్మ్ మేకర్లుగా సినిమాను తీయడం మా బాధ్యత. విమర్శించారు కదా? నేనేమీ దాన్ని డిఫెండ్ చేసుకోను. మా టెక్నికల్ టీంకు థాంక్స్. మమ్ముట్టి గారు, జీవా గారికి థాంక్స్. ఒక సినిమా రిలీజ్ అయ్యాక దాన్నుంచి బయటకు వచ్చేస్తా. యాత్ర 2 తీయాలని 2019లోనే నిర్ణయించుకున్నా. తండ్రీ కొడుకుల కథ చెప్పాలని అనుకున్నా. ఆ కథకు తగ్గట్టుగానే పాత్రలను పెట్టాను. వేరే పాత్రలు లేవు అని అంతా అడుగుతుంటారు. కానీ నా కథకు తగ్గట్టుగానే నేను పాత్రలు పెట్టుకున్నాను. సీఎం వైఎస్ జగన్ గారు ఇంకా సినిమాను చూడలేదు. త్వరలోనే చూస్తారు. నంద్యాల బై ఎలక్షన్ సీన్ తీశాను. కానీ ఎడిటింగ్లో తీసేశాను. సినిమా విడుదలై ఒక్క రోజే అయింది. సినిమా విడుదల రోజే మేం థియేటర్లకు వెళ్తే రియాల్టీ తెలియదు. సోమవారం నుంచి రియల్ టాక్ తెలుస్తుంది. థియేటర్లో మ్యూజిక్,



విజువల్స్, డైలాగ్స్కు మంచి రెస్పాన్స్ వచ్చింది. నాకు వీలైనంతగా సినిమాను ప్రమోట్ చేసేందుకు ప్రయత్నిస్తా. త్వరలోనే సేవ్ ది టైగర్స్ 2 రాబోతోంది. నేను ఓ కథను రాయడానికే టైం పడుతుంది. మెల్లిగానే సినిమాలు చేస్తాను. ప్రస్తుతం కొంత బ్రేక్ తీసుకుని సినిమాలు చేయాలని అనుకుంటున్నా అని అన్నారు.



సోషల్ మీడి యాలో హీరోయిన్స్ ఫోటో షూట్స్ కి కొదవ లేదు. అందాలు ఆరబోస్తూ

# బ్లాక్‌లో అందగత్తెలు

ఎంతో మంది స్టార్ హీరోయిన్స్ అందాలు చూపిస్తూ షేర్ చేసే ఫోటోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతూ ఉంటాయి. అయితే ఒకే ఫ్రేమ్ లో ముగ్గురు ముద్దుగుమ్మలు ఉండటం, వారు ముగ్గురు కూడా గ్లామర్‌తో పిచ్చెక్కించేలా ఉండటం చాలా అరుదుగా జరుగుతుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ కోసం బాలీవుడ్ స్టార్ ముద్దు గుమ్మలు టబు, కరీనా కపూర్ ఖాన్, కృతి సనన్‌లు సింగిల్ ఫ్రేమ్‌లో కనిపించారు. ముగ్గురు కూడా బ్లాక్ డ్రెస్‌లో అందంగా చిరు నవ్వులు చిందిస్తూ ఫోటో షూట్‌కి ఫోజ్ ఇచ్చారు. ముగ్గురు ముద్దు గుమ్మలు సింగిల్ ఫ్రేమ్‌లో ఉండటంతో ఈ ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

ఈ రేంజ్ గ్లామర్ పిక్‌ను ఈ మధ్య కాలంలో చూడలేదు అం టూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే మరికొందరు కన్నుల విందు అనేందుకు ఇదే ప్రత్యక్ష సాక్ష్యం అన్నట్లుగా అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఈ ఫోటో అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ పై తెగ సందడి చేస్తున్నారు. ముగ్గురు ముద్దు గుమ్మలో టబు మరియు కరీనా కపూర్‌ఖాన్‌లు సీనియర్ హీరో యిన్స్. వీరి కెరీర్ ప్రారంభం అయ్యి రెండు దశాబ్దాలు దాటినా కూడా ఇంకా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి.

# స్వీటీని లాక్ చేసి త్రిషని తెచ్చారు





విశ్వంభర'లో చిరంజీవికి జోడీగా త్రిషని ఎంపిక చేయడంపై చిన్న విమర్శ తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. రేసులో స్వీటీ అనుష్క పేరు కూడా బలంగా తెరపైకి రావడంతో యూవీ క్రియేషన్స్ అండ్ కో ఆమెని ఎంపిక చేయడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రచారం సాగింది. పైగా చిరంజీవి ఇంత వరకూ పూర్తి స్థాయిలో సినిమా చేయకపోవడం.. చిరంజీవి వయసుని సైతం స్వీటీ మ్యాచ్ చేస్తుంది తెరపై ఆ పెయిర్ కొత్తగా కనిపించడానికి అవకాశం ఉండటంతో అనుష్కని ఎంపిక చేయడానికి అవకాశం ఎక్కువగా ఉందని అంతా భావించారు. కానీ ఆమె స్థానంలో అనూహ్యంగా త్రిషని తీసుకొచ్చి సర్ ప్రైజ్ చేసారు. 18 ఏళ్ల క్రితం నాటి కాంబినేషన్ ని మళ్లీ యూవి క్రియేషన్స్ కలిపింది. దీంతో ఇది ఎలా సాధ్యమైందని రకరకాల కథనాలు తెరపైకి వచ్చాయి. స్వీటీ సదరు బ్యానర్ కి అంత కానిది అయిపోయిందా? అన్న విమర్శసైతం వినిపించింది. అయితే తాజా సన్నివేశం చూస్తుంటే అనుష్కని గ్రాండ్ గా రీలాంచ్ చేసే బాధ్యతనే యూవీ క్రియేషన్స్ మరోసారి తీసుకున్నట్లు కనిపిస్తోంది. 'మిస్ శెట్టి..మిస్టర్ పొలిశెట్టి' తో అనుష్క అదే బ్యానర్ లో రీలాంచ్ అయిన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా అనుష్క రేంజ్ హిట్ కాదు. అనుష్క మాస్ ఫాలోయింగ్ కి ఆ సినిమా ఏమాత్రం రీచ్ అవ్వ లేదు. దీంతో సదరు సంస్థ కూడా అనుష్క విషయంలో సరైన కథతో ముందుకు వెళ్లలేదా? అన్న ప్రశ్నా తాపం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో స్వీటీ తో ఏకంగా భారీ లేడీ ఓరియేంటెడ్ చిత్రాన్నే ప్లాన్ చేసిన ట్లు తెలు స్తోంది. ఆ సినిమా కోసం క్రియేటివ్ మేకర్ క్రిష్ నే రంగంలోకి దించుతున్నట్లు తెలుస్తోంది. ఇదంతా బాగా ఆలస్యమైన అప్ డేట్. వాస్తవానికి ఆ కాంబినేషన్ లో సినిమా పట్టాలెక్కేసిందని తాజా సమాచారం. నిన్నటి రోజున అనుష్క వీడియో ఒకటి లీక్ అయిన సంగతి తెలిసందో. ఓ హోటల్ లో అనుష్కతో పాటు ప్రమోద్ కూడా ఉన్నారు. దీంతో అసలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తుంది. అనుష్క లీడ్ రోల్ లో క్రిష్ ఓ చిత్రాన్ని సెట్స్ పైకి తీసు కెళ్లినట్లు వినిపిస్తుంది. దానికి సంబంధించిన అప్ డేట్ త్వరలోనే మేకర్స్ అధికారికంగా రివీల్ చేస్తారని తెలిసింది. దీంతో చిరంజీవి సినిమాకి త్రిషని సెట్ చేసి..క్రిష్ సినిమా కోసం అనుష్కని సీన్ లోకి తెచ్చిన ట్లు తెలుస్తోంది. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్ లో 'వేదం' తెరకెక్కిన సంగతి తెలిసిందే.

# శ్రద్ధా అందాల విందు



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044